శ్రీ మహర్షి మలయాళ స్వాముల వారి

బ్రహ్మవిద్యాప్రచారము





ప్రకాశకులు:
పాటి రామయ్య, విజయవాడ.
1951

శ్రీ మహర్షి మలయాళ స్వాముల

వారి

బ్రహ్మవిద్యా ప్రచారము

ప్రచురణ కర్తలు:

విజయవాడ వర్తక మహాజనులు,

సన్మాన సంఘాధ్యక్షులు,

నందిపాటి రామయ్య,

విజయవాడ.

1951

ప్రథమముద్రణ,
౮౦౦ ప్రతులు.



విజయవాడ రామా ప్రెస్ న
పరిమి నారాయణమూర్తి
ముద్రించబడినది.

తొలిపలుకు

శ్రీ మహర్షి మలయాళ స్వాములవారు విజయవాడ కృష్ణలంకలో 1948 సం॥ న జరిపిన చాతుర్మాస్య మహాయాగ సందర్భమున, విజయవాడ వర్తక మహాజనులు శ్రీ వారికి కావించిన అఖండ సన్మానమునకును ప్రచారము నిమిత్తమును వసూలు చేయబడిన ధనములో మిగిలిన సుమారు నూటఏబది రూపాయిల లోపు సొమ్మును శ్రీ వారిపేర ఒక చిన్నగ్రంథ మును ప్రచురించుటకు కార్యనిర్వాహకులు తీర్మానించిరి. కాని కొన్ని అనివార్యములు తటస్థించుటచే ఇంతవరకు ఆకార్యము జరుగక నిలిచిపోయియుండెను. దైవానుగ్రహముచే నేటికి కార్యము నెఱవేరినందుకు ధన్యులమనుకొనుచున్నాము.

—: ఈ గ్రంథములోని విషయములు :—

భారత సంస్కృతి — సన్న్యాసుల కృషి, అనువ్యాసము ఈ గ్రంథముయొక్క ప్రధానవిషయమై యున్నది. దీనికి అనుబంధముగ ఈ క్రింది ప్రచురణములు చేర్చబడినవి—

(1) శ్రీ స్వాములవారు కావించిన మహాకార్యములు.

(2) చాతుర్మాస్య మహావ్రత సంబంధవ్యాసములు — ఈవ న్యాసములు వార్తాపత్రికలనుండి సంగ్రహింపబడినవి.

(3) వ్రతసమాప్తిని గూర్చి యదార్థ భారతీ పత్రికా

(4) శ్రీ స్వాములవారి కర్పింబడిన కొన్ని సన్మానపత్రములు.

వీనితో ఈ గ్రంథమునకు అంగనిర్మాణ మేర్పాటు చేయబడినది.

శ్రీ మహర్షి మలయాళ స్వాములవారి, పవిత్రాశయములు, శ్రీ వారి ప్రబోధ ప్రభావము సంకల్పసిద్ధి, చరాచర ప్రాణికోట్లయెడల సహజసంపూర్ణప్రేమ, ఇత్యాది విషయములను పాఠక మహాశయులకు అందచేయుటలో మా యొక్క-ఉడుతా భక్తిసేవను ఆంధ్రప్రజానీకము గ్రహించి మమ్మును కృతార్థులం జేయుదురు గాక !

ఇట్లు,
విజయవాడ వర్తక మహాజనుల
తరఫున
శ్రీ స్వాములవారి సన్మాన
సంఘాధ్యక్షులు
నందిపాటి రామయ్య.

విజయవాడ,
15–1–1951.

భారత సంస్కృతి - సన్యాసుల కృషి

భారతదేశాభ్యున్నతికై తమజీవితముల నర్పణము చేసిన మహామహులలో (1) శంకరాచార్యులు (2) స్వామి వివేకానంద (3) స్వామి రామతీర్థ (4) మహాత్మాగాంధి (5) జవహరిలాల్ నెహ్రూ వీరు అగ్రగణ్యులు. భారత సంస్కృతికి వేద విజ్ఞానము, వైదికాచారము పునాదులు. వీనిలో వేదవిజ్ఞానము స్థిరమైనది. కాని వైదికాచారము దేశకాలావసరములకు అనుగుణముగ మారుచుండును. భిన్నమతములతోను విభిన్నసాంప్రదాయములతోను సంఘర్షణ తటస్థించినప్పుడు తన స్వరూపమునకు భంగము కలుగని విధమున తన రూపములను మార్చుకొనుచుండు సంస్కృతీ ప్రవాహము మనది.

సనాతనము పురాతనమునైన ఈ వేదవిజ్ఞానము ఆర్యఋషులు తమ సంతతియైన మనకు వారసత్వపుధనముగ సంక్రమింపచేసియున్నను ఇయ్యది సర్వమానవాభ్యున్నతికై వినియోగింపవలసిన ధర్మకర్తృత్వపుసొమ్ము అని పెద్దలు గ్రహించిరి. ఈ కారణమునలననే పైనదెల్పిన వ్యక్తులు మన సంస్కృతి ప్రభావమును దశదిశల వ్యాపింపచేసియుండిరి. ఆనాటి శంకరాచార్యులు మొదలు నేటి జవహరిలాల్ వరకు దిగ్విజయయాత్రలు జరిపి కృషి యొనర్చియుండుట వలననే శతాబ్దాలనాటి మన దేశదాస్య శృంఖలములు నేటికి పూర్తిగ విచ్ఛిన్నములై సర్వస్వతంత్ర రాజ్యకూటమిలో మన మాతృదేశము అత్యున్నత గౌరవ ప్రతిష్ఠా ప్రతిపత్తులను సంపాదింపగలిగినది. ప్రపంచ

శాశ్వత శాంతిస్థాపన పోషణలకు భారతదేశమిప్పుడు కీలక స్థానమును వహించినదని రాజకీయవేత్త లంగీకరించుచున్నారు.

ఇట్టి యోగ్యత మన బాహుబలమువలనగాని ఐశ్వర్య ప్రభావమువలనగాని రాజకీయతంత్రమువలనగాని లభ్యము కాలేదు. అధ్యాత్మజ్ఞానము నైతిక ధర్మబలము త్యాగబుద్ధి సత్యసంధత అహింసావలంబన నిరాడంబరజీవనము ఇట్టి సంప్రదాయలక్షణములు కాలప్రభావముచే మధ్య మధ్య క్షీణించుచు వచ్చినను మనలో అవి పూర్తిగ నశించక నిద్రాణంబులై యుండెను. కాని గాంధిమహాత్ముని చోదకత్వమువలన అవి తిరిగి చైతన్యవిలసితంబులై పునరుజ్జీవమొంది ఆచరణసాధ్యము లయ్యెను. కాన ఆ వేదకాలమునాటి ఔన్నత్యము నతిశయించిన స్థాయి మనకిప్పుడు సంప్రాప్తమైనది. నెహ్రూపండితుని పశ్చిమార్ధగోళ దిగ్విజయయాత్ర ఈ విషయమును ధృవపరచినది.

పాశ్చాత్యు లనుభవించు స్వాతంత్ర్యము స్థిరరూపమైనది కాజాలదు. సంపూర్ణమైనదియుకాదు. అది కేవలము రాజకీయసరిహద్దులలోనే బంధింపబడియున్నది. ఈ సంకుచిత సరిహద్దులను దాటి అధ్యాత్మజ్ఞాన సమన్వితమై ఆర్థిక సర్వ సమత్వమునకు అది దారితీయగలిగినప్పుడే మానవ స్వాతంత్ర్యము సంపూర్ణ సాఫల్యత నొందగలుగును. ప్రపంచపౌరుడు అని నెహ్రూపండితుడు పొందిన అమెరికన్ గౌరవ సన్మానమును తన మాతృభూమియగు భరతఖండ ప్రతినిధిగ తాను గ్రహించితినని ఆయన పలుకుచున్నాడు, విరుద్ధాదర్శములుగల రెండు

మహారాజ్యకూటములమధ్య సంధి సారథ్యమును వహించగల సౌభాగ్యత మన భారతావనికి నెహ్రూజీమూలమున లభించ గలదని అంతర్జాతీయ విజ్ఞులిప్పుడు రూఢిగ నిరూపించి యున్నారు. నూతనముగ నిర్మింపబడబోవు ఐసుద్రైక ప్రభుత్వము నందు మన భారతదేశమునకు అగ్రపీఠము లభించగల అవకాశముగలదని విజ్ఞులు నుడువుచున్నారు. బొంబాయిలో మొన్న జరిగిన తన షష్ఠి పూర్త్యుత్సవ సందర్భమున నెహ్రూపండితుని నోట వెలువడిన అమృత వాక్కులు మన భరతవర్షమునకు రాబోవు ఉజ్జ్వలభావి విషయమై అమోఘము లనబడుటకు సందియములేదు. "ఒక్క ఇండియాకుమాత్రమేగాక సమస్త ప్రపంచానికి కూడ మహోజ్జ్వల భవితవ్యం తథ్యమనే పరిపూర్ణమైన ఆశాభావముతో స్వదేశానికిప్పుడు నేనుతిరిగివచ్చినాను." ఇది నెహ్రూజీపలికిన సారభూతమైన సందేశము.

స్వామి రామతీర్థ ఏబది సం॥ల క్రిందట చెప్పిన జోస్యము సఫలము కాలేదని ఎవరైన నుడువగలరా ! 1947-వ సం॥ ఆగష్టు 15-వ తేది అర్ధరాత్రి భరతవర్షము పరప్రభుత్వ దాస్య విముక్తి నొందియుండెను. సర్వస్వతంత్రము నొంది స్వతంత్ర రాజ్యాంగమును నిర్మించుకొని, దానిననుసరించి సంఘపునర్నిర్మాణమును చేసికొనుచున్నది. ఒక్క సాంఘికరంగమునసే గాక రాజకీయ ఆర్థిక పారిశ్రామిక విద్యాసంస్కృతిరంగము లలో సహితము విప్లవమును రేకెత్తించి, సంస్కరించుకొని, సర్వతోముఖాభివృద్ధి నొందుచున్నది. అంతర్జాతీయముగ ప్రఖ్యాతిని గడించినది. ప్రముఖ అగ్రజాతులకు సుస్థిరశాంతి సందేశము నొసంగినది. నూతన ప్రపంచనిర్మాణ కార్యక్రమ

మున పాల్గొనుచు అగ్రరాజ్యములకు మార్గదర్శిని యగు చున్నది.

"నేనొక్కడనై గాని, అనేకులలోనుండిగాని భారతదేశములో సత్యధర్మములను పునఃప్రతిష్ఠించి నా దేశమును పూర్వౌన్నత్యమును మించినస్థితికి 1950 సం॥ లోగా తేగలనని భవిష్యత్తును చెప్పి ఆవాక్యముల సత్యత్వమును నిరూపించినవాడు ఒక హిందూ సన్యాసి. సన్యాసులు సోమరిపోతులనియు, భిక్షామాత్రోపజీవులనియు, పలుకువారు కొందరు గలరు. అయితే సన్యాసవేషధారులు లేకపోలేదు. ఇట్టిమోసగాండ్రు, కుక్షింభరులు, స్వార్థపరులు అన్నిరంగములలోను కలరు. వ్యాపారులలో ఉద్యోగులలో, అర్చకులలో సాధువులలో, కాంగ్రెసువాదులలో నున్నట్లే సన్యాసులలోకూడ కొందరు కలరు. కాని వ్యక్తులదోషములను, సంస్థల కంటగట్టరాదు. పరమపవిత్రులు, మహాత్యాగులు, వాసక్తులు, లోకోద్ధారకులైన సన్యాసులమూలముననే మనవేదధర్మము మన సంస్కృతి శతాబ్దములుగ పరమత పరప్రభుత్వదండయాత్రల తాకిడికి, లోనయ్యును నేటికి సజీవముగ నుండగలిగినది. గుప్తవంశపురాజుల నాటి అత్యున్నతభారతీయ విద్యాసంస్కృతులు నేటికిని కొంత నిలిచియున్న వనగ, అందుకు, శంకర వివేకానంద రామతీర్థమున్నగు సన్యాసులమేధాసంపదయు అనవరతకృషియు అధ్యాత్మజ్ఞాన ప్రచారమును, కారణములై యున్నవి. అధ్యాత్మజ్ఞానపునాదులు లేని ప్రపంచ పునర్నిర్మాణకార్యములు సఫలము కాజాలవు. దేశనాయకులు, ప్రపంచ అధినేతలు, ఎంత మేధావులైనను విజ్ఞానసంపన్నులయ్యును ఇంద్రియనిగ్ర

హాము భగవద్భక్తియు, ఆత్మజ్ఞానమును పొందినవారు కానిచో వారి కృషివ్యర్థము కాక తప్పదు.

మన ప్రాచీన ఋషిసత్తములు విద్యాసాంఘిక, రాజకీయాది వ్యవస్థలలోనుద్భవించగల ఇట్టిలోపముల నెఱింగినవారై గురుకులాశ్రమములను, దేశములో నచ్చటచ్చట స్థాపించి, ద్వాదశవర్ష విద్యాప్రణాళికల నేర్పఱచి, విద్యార్థిదశయందు గురుసన్నిధిని సర్వులకు బ్రహ్మచర్య పూర్వక నిర్బంధ విద్యాశిక్షణమొసంగుట కేర్పాట్లుచేసి అమలు జరిపియుండిరి. ఈ నిర్బంధ విద్యావిధానముచే విద్యార్థులకు సర్వవిద్యలతోపాటు నైతిక ప్రవర్తన, లోకసేవాపరత్వము క్రమశిక్షణ సర్వరక్షకుండగు పరమేశ్వరునియందు భక్తివిశ్వాసములు నిరహంకారము ఇత్యాది దైవీసంపదయు అలవడుచుండెను. ఇట్టి శిక్షణవిధానమున ఆరితేరిన విద్యార్థులే రాబోవు గృహస్థ, పౌరజాతీయ జీవితరంగములలో ప్రవేశించి తమ తమ ధర్మములను పవిత్రముగ నిర్వర్తించి లోకకళ్యాణమునకు సుభిక్షకు దారితీసియుండిరి. అట్టి గురుకులాశ్రమములే, ప్రాచీనకాలమున విశ్వవిద్యాలయములుగ పరిఢవిల్లి అన్యదేశ విద్యార్థులనుకూడ నాకర్షించి వారి ద్వారా మన విద్యాసంప్రదాయములను సంస్కృతిని, ఖండాంతరములలో ప్రచారముచేసి ప్రపంచవరివ్యాప్తి నొందునట్లు చేసియుండిరి.

కాని ఆధునిక విద్యావిధానములో విద్యార్థుల నైతిక ఆధ్యాత్మిక శిక్షణకు స్థానము లేకుండ చేయబడుటచే, విద్యార్థులకు విజ్ఞానము పెరిగినను హృదయము కృశించి ప్రేమవిలు

ద్వేషము ప్రబలి సర్వానర్థములకు దారితీయుచున్నవి. విజ్ఞాన శాస్త్రధురంధరులయ్యును, నేటి ప్రపంచనాయకులు, రెండు ప్రపంచమహాయుద్ధములకు కారణభూతులై తిరిగి తృతీయ మహాయుద్ధమునకు దారితీయుసన్నాహములలో చిక్కుకొను చున్నారు. ఇట్టి పరిస్థితులు త్వరలో చక్కబడనియెడల ముందు ముందు మానవత్వమే మాయ మగునేమోయని ప్రపంచము భీతిల్లుచున్నది.

ఈ సందర్భమున గత సంవత్సరం నవంబరు మాసములో కాశీవిశ్వవిద్యాలయ స్నాతకోత్సవ సందర్భమున శ్రీ కె. యం. మున్షీ మహాశయుడు హెచ్చరించిన వాక్యములు శిరోధార్యము లగుచున్నవి—"అధునాతనత్వంలో యున్న లోపాలలో ఒకటి యువకులకు భగవంతునిపై విశ్వాసం లేకపోవడం—జీవితమ, మహా త్రిమూర్తుల సాధనకనే నమ్మకం లేకపోవడం—తాను [illegible] పఠిరమనే విశ్వాసం లేకపోతే గాంధిజీ ఇంతటి [illegible]! లెనిన్ స్టాలిన్ యు. ఎస్. ఎస్. ఆర్. లలోని పిచ్చినమ్మకం మనయువకుల కుంది గనుకనే కమ్యూనిజం వ్యాపిస్తున్నది. మనది భగవద్విశ్వాసంగల జాతి. ఈ ప్రధానవిషయాన్ని గుర్తించనంతవరకు విశ్వవిద్యాలయాలు, సంస్కృతికి కలిగే ప్రమాదాన్ని ఎదుర్కొనగలశక్తిని పుట్టించ లేవు. ఆధ్యాత్మికంగా మన దేశం ప్రపంచానికి మార్గదర్శకమౌగు చున్నది. రామకృష్ణ పరమహంస, వివేకానంద, మాలవీయ మున్నగు వారిని ఆదర్శంగా కొని, యువకులు భారతసంస్కృతిని పరిశీలించి, తెలుసుకొనేదిగా చేసుకోవాలి."

ఇటీవల బొంబాయిలో జరిగిన అఖిలభారత సంస్కృతి మహాసభకు అధ్యక్షత వహించిన రెవరెండు హేరాస్ అను పాశ్చాత్యమతగురువు సహితము దాదాపు ఇట్టి భావములనే వెల్లడించియుండిరి.

"Three elements must be considered to which all cultural manifestations might be finally reduced. They are truth studied by intellect, goodness embraced by the will, and beauty created by the æsthetic imagination conseqenty all culture would be only a subjective revelation of truth, of goodnes s and of- beauty. God is the foundation of all true culture and that culture could not exist without God. The culture of a nation' to be fully complete and healthy, must be partly spiritual and partly material. Thus for a properly ordered society its culture must be such that its spiritual aspects should always prevail over the material ones.

అనగా సర్వతోముఖ వికాసముగల సర్వసంస్కృతులకు ముఖ్యముగ మూడు అంగములుండవలెను (1) బుద్ధి, గ్రాహ్యమగు సత్యము (2) నైతికధర్మ శక్త్యధీనమగు శివము (3) హృదయములో రసోత్పత్తి కారణమగు సుందరము — కాన సత్యము శివము, సుందరము అనబడు సచ్చిదానంద స్వరూప దైవమును వ్యక్తపఱచు జీవుల మానసిక పరిణామమే సంస్కృతి యనబడును. నిజమైన సంస్కృతికి అట్టిదైవమే మూలాధారము. ఆ యాధారము లేని సంస్కృతిగాని, సాంఘిక వ్యవస్థగాని నిలువలేదు. ఒక జాతియొక్క సంస్కృతి సమగ్రమును సంతృప్తము కావలెనన్న ఆధ్యాత్మిక కొంత భౌతికముగను కొంత

ఆధ్యాత్మికముగ నుండవలెను. అయితే క్రమశిక్షణ లక్షితం బగు నొకజాతియొక్క సంస్కృతి యందు భౌతికి ప్రమేయము కన్న పరమార్థతత్త్వమే పైచేయిగ నుండవలెను

ఈపాశ్చాత్య మతగురువు నిర్వచించిన సంస్కృతి శబ్దార్థము, సనాతన వేదమతసిద్ధాంతమునకు అనుగుణముగ నున్న దనుటలో ఆశ్చర్యమేమియులేదు మన భగవద్గీతా ధర్మము కూడ ఈ ప్రక్రియనే అనుసరించినది. విద్య ఇహాపరముల రెంటెని, సాధించగలిగినదిగ యుండవలెను. ప్రకృతి పరాపరముల సమ్మేళనమేగదా! పరాపరములలో యేయొక్కదానిని నిర్లక్ష్యము చేసినను విద్యా సంస్కృతులు, సమగ్రములు సంపూర్ణములు కాజాలవు ఈ కారణముచేతనే భక్తి జ్ఞానములను విడనాడని కర్మయోగమే భగవద్గీతాశయమని లోకమాన్య బాలగంగాధర తిలక్ - మహాత్మాగాంధి - మున్నగు సుప్రసిద్ధ గీతాభాష్య కారులు ప్రవచించియున్నారు.

శ్రీమహర్షి మలయాళ స్వాములవారును పదే పదే ఈ సత్యమునే తమ బ్రహ్మవిద్యా ప్రచారమునందు లోకమునకు చక్కని ఉపపత్తులతో చాటుచు వచ్చిరి. యథార్థభారతి 22 వ సంపుటము 10 వ సంచిక 201 పుటలోని వాక్యములను, గమనింపుడు, ద్వేవిద్యేవేది తవ్యేతు శబ్దబ్రహ్మపరంచయత్ అనగ మానవుడు ఇహాపరములకు సంబంధించిన విద్యల రెంటి నభ్యసించవలెను. అందులో మొదట ఇహమునకు సంబంధించిన శాస్త్ర మభ్యసించి పిమ్మట పరమునకు సంబంధించిన బ్రహ్మవిద్యనుకూడ నభ్యసించవలెను. అప్పుడే పాదద్వయము గలవాడు

సుఖముగ విహరింప గలుగునట్లు మానవుడు సుఖముగ జీవింప గలుగును. అలాగున చక్రద్వయముగల శకటము అపాయము లేక గమ్యస్థానమును చేరునట్లు మానవుడు తనకు గమ్యముగు ముక్తిపదవిని చేరగలుగును.

ప్రపంచములో, సుస్థిర శాంతి సుఖములను నెలకొల్పుటకై వేదమతసిద్ధాంతములను సక్రమముగను, అనుష్ఠాన పూర్వకముగను గ్రహించిన సర్వసంగ పరిత్యాగులైన, సన్యాసులు, ప్రచారము చేయుటకు పూనుకొనవలసియున్నారు.

మరియు నూతన విజ్ఞాన శాస్త్రమునకును ఆధునిక పరిస్థితులకును అనుగుణమైన మార్పులతో మన ప్రాచీనార్యఋషులు ఏర్పరచిన ఋష్యాశ్రమములను దేశమ దక్కడక్కడ స్థాపించి పనిచేయుట సన్యాసులవిధియై యున్నది. అట్టి ఆశ్రమములను పోషించి, ప్రోత్సాహపరచుట సంసారుల బాధ్యతయైయున్నది.

ఇట్టిమహాత్తరఆశయములతో శ్రీవ్యాసాశ్రమ స్థాపనాచార్యులగు, మహర్షి మలయాళస్వాములవారు ఇరువది అయిదు సంవత్సరములనుండి, విశాలాంధ్ర దేశమున సంచార ప్రచారములు చేయుచు, జాతిమత కులవర్గ భేదములు లేకుండ, అనేక స్త్రీపురుషులకు బ్రహ్మజ్ఞానమును బోధించి, మనజాతీయసంస్కృతి నుద్ధరించి పరోక్షముగ దేశమునకు స్వరాజ్యము ను ప్రత్యక్షముగ జాతికి స్వారాజ్యమును సాధించుటకు కృషిసల్పిన మహనీయులలో నొకరు. శ్రీవారి పాదకమల సన్నిధిని ద్వాదశ వర్ష బ్రహ్మచర్యవ్రతపూర్వక, తపశ్చర్య జరిపి, పంచాహ్నిక, విధానమున యథాశాస్త్రముగ సంప్రదాయపద్ధతిని శ్రీవారి

వలన పరమహంస విద్వత్సన్యాసమును గ్రహించిన శ్రీవిద్యా ప్రకాశానందగిరి స్వాములవారు తమ గురువుదేవులగు శ్రీ మలయాళ మునీంద్రుల యనుజ్ఞను బడసి ప్రచారకార్యక్రమమునకు గడంగుచున్నారు. ప్రొద్దుటూరు, చిత్తూరు, విజయవాడ, బెంగుళూరు, బొరంగిపేట, వెంకటగిరి, మున్నగుపట్టణములలో బ్రహ్మవిద్యా ప్రచారము జరిపియున్నారు. ఇకముందు ప్రచారముతో పాటు నిర్మాణ కార్యక్రమమునుకూడ శ్రీవారు చేపట్టవలసి యున్నారు

భారత సంస్కృతీపోషణకును లోకోద్ధరణమునకును, యుగయుగాంతరములుగ, సన్యాసులుచేయుచు వచ్చిన సేవ, వర్ణనాతీతము. ప్రపంచ పునర్నిర్మాణమునకును, నూతన సంఘ వ్యవస్థీకరణమునకును మిత్రరాజ్యములవారు ప్రస్తుతము చేయుచున్న కృషి సఫలముకావలసియున్నచో, వారు మన ఆర్య ఋషులు, యతీశ్వరులు, సాధుపుంగవులు, చేయు సదుపదేశములను ఆధారముగ గైకొని నిష్కాములై, చిత్తశుద్ధితో, భగవదర్పణ బుద్ధితో

సర్వభూతేషుచాత్మానం, సర్వభూతాని చాత్మని
ఈక్షతే యోగయుక్తాత్మా, సర్వత్ర సమదర్శనః ॥

ఇట్టి పరమలక్ష్యమును దృష్టిలో నుంచుకొని ప్రవర్తించవలసి యున్నారు. వేదకాలమున, వ్యాసమునీంద్రుడు తన శిష్యులగు వైశంపాయనాదులకును, బౌద్ధయుగమున బుద్ధభగవానుడు తన శిష్యులకును, మధ్యకాలమున గోవిందభగవత్పాదాచార్యులు తమ శిష్యులగు శంకరాచార్యులకును, ఆధునిక యుగమున శ్రీ

రామకృష్ణపరమహంస తనశిష్యుడగు స్వామివివేకానందునకును, ప్రస్తుత మన కాలమున మహాత్మాగాంధి నెహ్రూపండితునకును తమ తమ ఆత్మజ్ఞానమును దివ్యప్రభావమును శిష్యులకు గఱపి, వేద విద్యాసంస్కృతులను ప్రచారము ద్వారా, ప్రపంచపరివ్యాప్తి నొనరించియుండిన చందమున నేడును రవీంద్రునివలె అనేకమంది మహానుభావులు భారతపుణ్యభూమియందు దివ్యాశ్రమములను స్థాపించి శిష్యులనుతయారుచేసి వారిద్వారా ప్రపంచ సుస్థిరశాంతి ప్రచారమునకు పూనుకొనియున్నారు. అట్టి మహామహులలో, శ్రీ వ్యాసాశ్రమ స్థాపకులగు శ్రీమహర్షి మలయాళస్వాములవారు మన దేశమునకు ముఖ్యముగ విశాల ఆంధ్రావనికి చేసిన చేయుచున్న, చేయబోవు మహత్తరసేవను మన ప్రజాప్రభుత్వము గుర్తించవలసి యున్నది.

ఆంధ్రభాషా సాహిత్యకవిని గుర్తించి. గౌరవించిన మన మద్రాసు ప్రభుత్వము ఆంధ్ర ప్రజానీకముయొక్క కృతజ్ఞతకు పాత్రులైయున్నారు. అట్లనే ఆంధ్ర బ్రహ్మజ్ఞాన సాహిత్యకవియనందగు శ్రీ మహర్షి మలయాళస్వాములవారు ఆంధ్రప్రజలకు అవిచ్ఛిన్నముగ ఇరువదియైదు సంవత్సరములు బ్రహ్మవిద్యా సాహిత్యమునందచేసి వారి కాధ్యాత్మికోన్నతిని కలిగించి ఇప్పుడు తమ సంస్థయొక్క రజతోత్సవమునుకూడ జరుపుచున్నారు. కాన ప్రభుత్వమువారు శ్రీవారి అఖండ సేవను గుర్తించి గౌరవించి ఆంధ్రులకృతజ్ఞతకు పాత్రులయ్యెదరుగాక ! ఇది ప్రజాప్రభుత్వమైయున్నందున ప్రజలయొక్క న్యాయమైన వాంఛితమును సిద్ధింపజేయుదురుగాక !

and its progress may as well be gauged aright, if we are alive to the fact that not less than hundred institu tions have already becom affiliated as organs to the Head institution known as Vyasa Asram.

(10) In this Asram a number of permanent buildings supported by iron girders stand erected, with the Swamiji's personal funds (Bhiksha Dravya) viz. waiting rooms for the use of piligrims and visitors, spacious dining Hall, Library, Devotion rooms Prayer-hall and the deity's Sanctum - Sanctorum; Swamiji himself residing in an ordinary thatched hut and living on a simple and well regulated diet

---

శ్రీమహర్షి మలయాళ స్వాములవారు

చిత్తూరుజిల్లా యేర్పేడు పర్వతపంక్తులలో ముప్పది సంవత్సరముల క్రిందట శ్రీ వ్యాసాశ్రమమును పవిత్రసంస్థను స్థాపించిన పరమగురువు ఈస్వాములవారు. స్వామిజీ నెరవేర్చుచున్న మహాకార్యముల కొన్నింటిని తమ దృష్టికి తెచ్చుచున్నారము.

(1) పరావిద్యయగు బ్రహ్మజ్ఞానమును యోగ్యత గలసాధకులకుఉపదేశించి వారికి శిక్షణ మొసంగుచున్నారు. ఇట్టి సాధకులలో విశ్వవిద్యాలయ పట్టభద్రులుకూడ గలరు.

(2) శ్రీ వేంకటేశ్వర సంస్కృతపాఠశాల అను పేరుతో నొకసంస్కృత ఉత్తమతరగతి బోధనాలయమును నెలకొల్పి స్త్రీ పురుషులకు సంస్కృత సాహిత్య జ్ఞానమును గరపుచున్నారు. ఇందు తీర్ణులైన వారిలో కొందరు తర్క-వ్యాకరణ సాహిత్య వేదాంతశిరోమణి పట్టములను బొందినవారున్నారు. ఒక బ్రాహ్మణేతర కన్యాలలామ ఇటీవలనే వ్యాకరణ శిరోమణి పట్టమును సంపాదించినది. ఇది సర్వులకు గర్వకారణము కాగలదు.

(3) సుమారు 25 సంవత్సరములనుండి యథార్థభారతి యను పేరుతో నొక ఆధ్యాత్మిక మాసపత్రికను నడుపుచున్నారు. విశ్వప్రేమమతము, ప్రపంచశాంతి జీవులముక్తి. ఇత్యాది విషయములను ప్రచారముచేయుటకై కంకణము గట్టుకొన్నదీ పత్రిక.

(4) మరియు సమ్యక్ జ్ఞానమును బోధించు అనేక వేదాంత గ్రంథములను ప్రచురించుచున్నారు. సంఘాభివృద్ధి నిరోధకములును స్వతంత్రాలోచనాశక్తి వేళ్ళుపుడుగులవంటియు, దేశాభ్యుదయ కార్యమును కుంటుపరచునట్టివియు నగు చిరకాల మూఢ నమ్మకములకును, అంధవిశ్వాసములకును, సంకుచితభావములకును గొడ్డలిపెట్టుగా నున్న యీ గ్రంథములు సనాతనధర్మము, వేదాంత జ్ఞానములను బోధించుచున్నవి.

(5) ఈ గ్రంథప్రచురణ కార్యనిర్వాహణములకై శ్రీ స్వామిజీ చిత్తూరు పట్టణమున సుమారు లక్షరూప్యములను వెచ్చించి వేదవ్యాస ముద్రణాలయమును ఒక దివ్యభవనమున నెలకొల్పి దానిని నిర్వహించుచున్నారు.

(6) శ్రీ స్వామీజీ యొనర్చిన ఘన కార్యము లన్నింటి లోను సంస్తవనీయమైనది, అఖిలభారత కాంగ్రెసు మహా సభా సమావేశములతో, తులదూగునటుల శ్రీ స్వాముల వారు, తెలుగుగడ్డపై (నిజాం సంస్థానంసహా) పట్టణ, పల్లె లలో, సనాతన వేదాంత జ్ఞానమహాసభా సమావేశములను ప్రతిసంవత్సరం ఫాల్గుణ పౌర్ణమి పుణ్యదినమున ఉపక్రమించి అత్యంత విజయోపేతముగ జరిపి అచ్చట సమావేశమగు వేలకొలది జనులకు విశ్వప్రేమ, పరమసత్య సందేశములను అందించుచుండిరి. అట్టి సమావేశము లిప్పటికి ఇరువదినాలుగు ముగిసినవి.

(7) ఇవిగాక స్వామిజీ ఆంధ్రావనియందు సంస్కృతో ముఖ విద్యావ్యాప్తికై, బహుళమైన ప్రచార కార్యక్రమ మును జరుపుచు, తద్ద్వారా ఆంధ్రులలో మానసిక నైతిక, ఆధ్యాత్మిక రంగములయందు చైతన్యమును రేకెత్తించియు న్నారు. విద్యావంతులలోనే గాక నిరక్షరాస్యులగు హరిజ నులు నిమ్నజాతులలో సహితము అన్నివర్గములలోను శ్రీ వారి భక్తులనేకులు గలరు.

(8) శ్రీవారి ముఖ్యశిష్యులలో కొందరు గాంధిమహా త్ముల అసహాయోద్యమము ఉద్ధృతముగా సాగినకాలమున ఆ యుద్యమములో చేరి, కారాగారాది శిక్షలపాలై, దేశ మున రాజకీయ విప్లవమునకు చేయూతనిచ్చి 1947 సం॥ 15 వ ఆగష్టు తేదీన ప్రారంభోత్సవము కావింపబడిన భారత స్వాతంత్ర్య సంపాదనమును సమకూర్చినవారైరి.

(9) స్వాములవారి పరోపకారోద్యమము దశదిశల శీఘ్రవ్యాప్తి నొందుచున్నదనుటకు తార్కాణముగ, మాతృసంస్థయనందగు శ్రీవ్యాసాశ్రమమునకు అనుబంధ శాఖలు, పలుతావుల శతాధికముగ పెరుగుచున్నవని విన్నవించవలసి యున్నాము.

(10) శ్రీ స్వాములవారికి భక్తులొసంగుచుండిన భిక్షాద్రవ్యములో శ్రీ వ్యాసాశ్రమమున అనేక శాశ్వత భవనములు, కట్టడములు నిర్మింపబడి యుండుట మరియొక విశేషము. ఆశ్రమమునకు వచ్చు యాత్రికుల యుపయోగార్థమొక విశ్రాంతిభవనము సమిష్టిభోజనమున కుపకరించు విశాలమైన భోజనశాల తాపసులకు ధ్యానమందిరము పుస్తకభాండాగారము, భక్తులసమావేశ మందిరము మున్నగునవిగూడ కట్టడములుగలవు. కాని శ్రీగురుదేవునకు నిరాడంబరమగు నొక పూరిపాకయు నియమిత సాత్వికాహారముమాత్రమే. ఇవియే శ్రీవారికి జీవనసామగ్రియై యొప్పారుచున్నవి.

ఓం

శ్రీ మహర్షి

మలయాళ స్వాముల వారి

చాతుర్మాస్యమహాయాగము

— యాగోద్దేశము —

ఆంధ్రావనిలో కాళహస్తి పుణ్యక్షేత్ర సమీపస్థ యేర్పేడు పర్వతపంక్తులలో ముప్పది సంవత్సరముల క్రిందట శ్రీ వ్యాసాశ్రమమను పవిత్ర సంస్థను స్థాపించిన పరమగురువు ఈ స్వాములవారు.

మహాత్మాగాంధి తలపెట్టిన ప్రపంచశాంతి, మతసామరస్య ప్రచారమునకు దోహదమొనర్చుటకును ప్రజానీకమునకు జననమరణ సంసార బంధవిముక్తిద్వారా ఆనందావాప్తిని కలిగించుటకును తమ భక్తజన శిష్యబృంద యతీశ్వర వర్గసమేతముగ 1948 సం॥ జూలై 15వ తేదీన శ్రీస్వాములవారు, విజయవాడ పురమునకు వేంచేసి పవిత్ర కృష్ణానదీతీరమున రాణీగారి ఉపవనములో ప్రత్యేకముగ నిర్మింపబడిన ఆశ్రమ కుటీరమందు తాత్కాలికముగ ప్రవేశించియుండిరి.

— యాగ కార్యక్రమము —

సర్వధారి నామ సం॥ ఆషాఢ శుద్ధ ఏకాదశి శుక్రవారం (16-7-1948) మొదలు కార్తీకశుద్ధ ద్వాదశి శనివారము (13-11-1948) వరకు నాలుగుమాసములు జరుగు చాతుర్మాస్య మహాయాగ దీక్షను శ్రీవారు వహించిరి ఈ దీక్షాకాలములో

వేదాంతోపన్యాసము లిచ్చుటయు విభిన్న జాతి వర్ణవర్గముల వారిమధ్య సామరస్యమును ఐక్యభావమును కలిగించుటకై భగవద్గీతోపదేశములు, సర్వమత ప్రవర్తల ఆరాధనలు అగ్నిహోత్రాహుతులు, సమష్టిప్రార్థనలు భజనలు హరికథలు మున్నగు దైవకార్యములను జరిపించుటయు, జ్ఞానవిజ్ఞానములందారితేరిన ఆచార్య పురుషులు తమతమ విద్యాకళలనుగూర్చి మహోపన్యాసము లిచ్చుటయు శ్రీవారి దైనందిన కార్యక్రమమునందు చేరియున్నవి. పుణ్యఫల ప్రదమైన కార్తీక మాసములో ఒక్క దినమున వన సమారాధన జరిగినచో జన్మార్జిత పాపపుంజము దగ్ధమై మానవులకు భక్తిజ్ఞాన వైరాగ్య కారణంబగునని పురాణములు ఘోషించు చున్నవి. ఇట్టిస్థితిలో శ్రీవారు వేంచేసి యున్న ఈ యుపవనమున వందలాది జనులకు నిత్యకల్యాణం పచ్చతోరణమన్నట్లు అహర్నిశములు సంతర్పణ సమారాధనలు జరుగుటయేగాక భగవన్నామ సంకీర్తనము ఆత్మజ్ఞాన ప్రబోధము ధ్యానతపః పూజలు బ్రహ్మనిష్ఠలు విరామము లేక జరిగి యుండినందున ఎంతపుణ్యరాసి యార్జింపబడెనో ఊహాతీతమైన విషయము.

చాతుర్మాస్య మహాయాగాంతమున శిష్యులయొక్కయు శిష్యురాండ్రయొక్కయు సమష్టి గుర్వారాధనలు జరిగియుండుట గమనింపదగిన యొకవిశేషము. ప్రథమమున జరిగిన మహిళా సమావేశమున శ్రీమతి తూనుగుంట్ల సుశీలాదేవిగారి భక్త్యాంజలి సమర్పణమహ జరిగెను. మరునాడు జరిగిన పురుషుల సమావేశమున బ్రహ్మశ్రీ తూనుగుంట్ల రామస్వామిగుప్తగారు నేటి కలియుగమును కృతయుగముగ పరివర్తనము చేయగల శ్రీ

స్వామిజీయొక్క మహోజ్వల ప్రతిభాశక్తిని ప్రశంసించుచు ప్రసంగము నొనర్చిరి. ఈ రెండు సమావేశములలోను బ్రాహ్మణేతర సోదరీమణులు వేదపన్నములను స్వరయుక్తముగ అధ్యయన మొనర్చియు, ఉపనిషత్తుల కొన్నింటిని అనర్గళముగ వల్లించియు, బ్రాహ్మణేతరులకును, స్త్రీలకును, వేదాధికారము లేదని ఇదివరలో విశ్వసించియుండిన అనేకమంది ప్రజలను ఆశ్చర్య చకితులుగ నొనర్చి, వారిఅందరి విశ్వాసములకు అనాటితో స్వస్తి వాక్యము చెప్పియుండిరి.

యాగ సమాప్తిదినము అనగ ప్రబోధ ద్వాదశినాడు పూర్ణాహుతి హోమము జరిగెను. అంతట శ్రీ స్వాములవారు శిష్యబృంద భక్తజన సమేతముగ, పావన కృష్ణానదికి హరినామ సంకీర్తనముతో పాదచారిమై వెడలి అందు అవభృత స్నాన మాచరించి క్రతుసమాప్తి యొనర్చిరి. కార్తీక పౌర్ణమి వ్యాస పూర్ణిమ యగుటచే స్వామిజీ శ్రీ వ్యాస మహర్షికి పూజాదుల జరిపి, శ్రీవారి యాచారము ననుసరించి క్షేత్రదైవములగు దుర్గా మల్లికార్జునుల సందర్శనార్థము ఇంద్రకీలాద్రి నధిరోహించి అనాది దంపతులగు ఆగౌరీ శంకరులకు విధిప్రకారము అర్చనాదుల జరిపించిరి, తిరిగి ఆశ్రమమునకు చేరుమార్గము లలోగల కొందరు భక్త-యాహ్వానముపై వారల గృహద్వార ముయొద్ద సన్మాన సత్కారములనొంది యాభక్తుల యభీష్టమును సిద్ధింపజేసిరి. ఇందు ప్రథమ సన్మానము ఇంద్రకీలాద్రి పాదతల మున దుర్గా మల్లికార్జునపర్వత సోపానముల ంటిమధ్యను గల ఓంకారనిలయంయొద్దజరిగెను.

సందేశ సారాంశము

వేదాధ్యయనమునకును సన్యాసస్వీకరణమునకును గుణ కర్మలే యోగ్యత కలుగచేయవలెను. జాతిమత వర్ణలింగ భేదములకు ప్రాధాన్యత నిచ్చుటతగదు. జాతి విపక్షత మతోన్మాదము, ఇవియే పర్యవసానమున ప్రపంచమునందు రక్తపాత విధ్వంస, అరాజక అశాంతులకు, దారితీయుచున్నవి. ఇవి అజ్ఞాన జనకములు. అవిద్యాప్రేరితములు. అవివేక మూలములు. జీవుడు స్వరూపమందు శివుడు వ్యష్టిసమష్టులు మూలమందొక్కటే. పిండాండ బ్రహ్మాండ అభిన్నత్వములకుదాహరణముగ భే మానవ దేహములలోని వివిధావయవముల ధారణ పోషణ క్రియలకు ప్రాణప్రదమైన పరిశుద్ధరక్తమెట్లవసరమో, అట్లనే ప్రపంచమున రాజకీయ సాంఘిక, ఆర్థిక, నైతిక మత, వైజ్ఞానిక కళావిషయములయందు మానవుల కృషికి శక్తిసంపదలను పరిశుద్ధతను ప్రసాదించుటకు.

"అహం బ్రహ్మాస్మి"

అనగ కించిజ్ఞుడననుకొను మానవుడు నిజముగ సర్వజ్ఞుడగు మాధవుడేసుమా! అను స్వరూపజ్ఞానము అత్యంతావసరము. సర్వానర్థమూలమగు దేహాభిమానమును స్వార్థపరత్వమును పైన దెల్పిన సర్వైక్య జ్ఞానము లేకపోవుట వలననే ఎన్నియో యుద్యమములు అపజయమొందుటకు కారణమైయున్నది.

దేహములోని సమస్త భాగములకు, విశుద్ధరక్తమును తయారుచేసి ప్రసరింప చేయుటకు దేహముయొక్క కేంద్రస్థాన ,

మున హృదయము పిండమొకటి వ్రేలాడుచున్న చందమున విశాల విశ్వ ప్రపంచమున అందలి వివిధ దేశములకు ఆత్మజ్ఞాన ప్రసార మొనర్చుటకై భూవలయ కేంద్రస్థానమున భరతఖండము స్థిత మైయున్నది. మానవ దేహమధ్యమున హృదయ పిండము తలక్రిందుగ వ్రేలాడు తామర మొగ్గవలె కన్పించు పగిది భూగోళ పటమును విప్పిచూచువారలకు మన భరతఖండము ప్రపంచ మధ్యభాగమున అధోముఖ పద్మకోశమువలె ద్యోత కమగును. ఇది దైవసిర్ణయము.

'పద్మకోశ ప్రతీకాశగ్ం హృదయం చాప్యధోముఖమ్' ఇది శ్రుతి వాక్యము.

ఇప్పు డిప్పుడే విజాతీయ సంపర్కమునుండి విడుదలయైన మన స్వతంత్ర భరత వర్షము మిత్రరాజ్య సమితికి ఆర్షవిజ్ఞాన జ్యోతి నందించుటకు సిద్ధముగ నున్నది. ఈజాతి సమితి, సజీవ ముగ వర్ధిల్లి సార్థకముగ వ్యవహరింప దలచినచో మన భారత దేశ సనాతన వైదిక ఆర్షధర్మములగు అహింసా సత్యమార్గ ముల నవలంబించి ధర్మకర్తృత్వమును నెఱవేర్చవలసియున్నది. వివిధదేశ భాగ్యగతులను భావి ప్రపంచ నిర్మాణమును తన హస్తగత మొనర్చుకొన్న ఈ మిత్రరాజ్యసమితి ప్రప్రథమమున తన స్వార్థమునకు స్వస్తి చెప్పవలెను. న్యాతిశయమును విడ నాడవలెను. స్వాభిమానమును విస్మరించవలెను. స్వప్రయో జనముల నతిక్రమించవలెను బాహ్యరూప నామములకు ప్రాధా న్యత నిచ్చుటమానవలెను. జన్మాధిక్య సిద్ధాంతములకు తిలోద కములను వదలవలెను. వరంపరాగత హక్కు లకు స్వాహా చెప్ప

వలెను. కుటిలనీతికి, కుయుక్తులకు తావిచ్చు పద్ధతిని వదల వలెను. ఏక ప్రపంచ, విశ్వమానవ సౌభ్రాతృత్వ దృష్టి నల వరచుకొని.

'ఏకంసత్, విప్రాబహుధావదని' అనునట్లు, ప్రపంచ వైవిధ్యమునందు ఏకత్వమును దర్శించి (Uinty in Diversity) సర్వ మానవాభ్యుదయమునకును సర్వ భూతహితమునకును చిత్తశుద్ధితో కృషిసల్పవలెను. ఈ వాక్యములు పాలకులగు ప్రభుత్వములకేగాక, పాలితులగు ప్రజలకుకూడ వర్తించును.

—స్వామి సాధించిన కార్యములు—

చిత్తూరు పట్టణమున స్వాములవారు లక్షరూప్యములను వెచ్చించి వేదవ్యాసముద్రణాలయమును నెలకొల్పి దానిని నిర్విఘ్నముగ నిర్వహించుచున్నారు. వేదాంతము ఆత్మజ్ఞానము సనాతన ధర్మము విశ్వమతము భావస్వాతంత్ర్యము చిత్తశుద్ధి ఇత్యాది విషయములను బోధించు శతాధిక గ్రంథములను రచించి ప్రసిద్ధిగాంచిన గ్రంథకర్త ఈస్వాములవారు. ఆధ్యాత్మిక సమ్యక్ జ్ఞానప్రచారమునకై సుమారు 25 సంవత్సరముల నుండి యథార్థభారతి యను పేరుతో నొక ఆధ్యాత్మిక మాస పత్రికను క్రమము తప్పక అవిచ్ఛిన్నముగ నడుపుచున్నారు. అఖిలభారత కాంగ్రెసు మహాసభా సమావేశములతో తుల తూగునటుల శ్రీస్వాములవారు తెలుగు గడ్డపై పట్టణపల్లెలలో సనాతన వేదాంత జ్ఞాన మహాసభా సమావేశములను ప్రతి సంవత్సరం ఫాల్గుణ పౌర్ణమి పుణ్యదినమున ఉపక్రమించి దిన త్రయము అత్యంత విజయోపేతముగ జరిపి అచ్చట సమావే

మగు వేలకొలది జనులకు విశ్వప్రేమ దయాసత్య శౌచధర్మ ముల నుపదేశించు చున్నారు. అట్టిసమావేశము లిప్పటికి ఇరువదిరెండు ముగిసినవి. శ్రీ స్వాములవారి పరోపకారోద్య మము దశదిశల శీఘ్రవ్యాప్తి నొందుచున్నదనుటకు తార్కాణ ముగ మాతృసంస్థయగు శ్రీవ్యాసాశ్రమమునకు అనుబంధ శాఖలు పలుతావుల శతాధికముగ పెరుగుచున్న వను విష యము మరువదగదు.

కాంగ్రెసుకు సహాకారము

స్వామి ఖద్దరువస్త్ర దీక్షాబద్ధులు. శ్రీవారి శిష్యులలో కొందరు నిత్యము నిర్ణీత సమయమున రాట్న పరిశ్రమ చేయు చుందురు రాట్న చక్రమునకును ప్రణవచక్రమునకును సాదృశ్య ప్రతిపాదనము చేయుచు బ్రహ్మశ్రీ తూనుగుంట్లరామ స్వామి గుప్తగారు రచించిన "ఖాదీతత్త్వము" అను గ్రంథమును శ్రీస్వాములవారు ఈ రాట్న పరిశ్రమ భక్తులకు బహూకరించి ఖద్దరు పరిశ్రమను ప్రోత్సహించిరి.

మరియు శ్రీవారి ఆశ్రమమున మూడు మాసములు తన స్వంతఖర్చులతో ప్రతినిత్యం మధ్యాహ్నం రెండుగంటలు హరి కథాకాలక్షేపము చేసి ప్రజలను రంజింపచేసిన బ్రాహ్మణేతర యువకుడు భాగవతార్ కొండసాని శ్రీమన్నారాయణగారికి శ్రీస్వాములవారు సువర్ణపతకము నొసంగి ఆయన నిష్కామ భగవత్సేవను ప్రశంసించిరి. ఈపద్ధతి కాంగ్రెసు బుర్రకథ ప్రచారమును పోలియున్నది. మరియు జన్మమునుబట్టిగాక,

గుణమునుబట్టి, జనులను సత్కరించువిధానము కాంగ్రెసుకు సమ్మతము.

శిష్యులనుండి పాదపూజను గ్రహించుటలో అగ్రజాతి స్త్రీ పురుషులతో సరిసమానముగ అంత్యజాతి హరిజన సోదరులను సహితము, తమ పాదస్పర్శ చేయుటకు స్వామి ప్రేమతో నంగీకరించి అస్పృశ్యాచారి పాదసేవను గ్రహించు చున్నారు. ఆగష్టు 15 వ తేదీన స్వామి తమ ఆశ్రమమునందు భారత ప్రథమ స్వాతంత్ర్య దినోత్సవమును అత్యంతశ్లాఘాపాత్రముగ జరిపించి యున్నారు. సన్న్యాసాశ్రమ ప్రాంగణమునందు కాంగ్రెసు జెండా నెగరను త్రివర్ణ జాతీయ పతాకనుకూడ ఆనాడచ్చట నెల కొల్పి పూజాదులను జరిపించి జాతీయగీతమును పాడించి జాతీయ జెండాను గౌరవించినారు. మరియు నిజాములో మన భారతసేనలు పొందిన శీఘ్రకాల అఖండవిజయమునకు భారత గవర్నరు జనరల్ గారి ఆదేశానుసారం తమ ఆశ్రమమునందు కూడ సెప్టెంబరు 26వ తేదీన జరిపించి తమ ప్రియశిష్యులలో నొకరగు శ్రీస్వామి విద్యాప్రకాశానంద బి.ఏ.గారి యధ్యక్షతను ఆనాడు అచ్చట నొక బహిరంగసభ జరిపించి, దేశభక్తులగు ప్రముఖులచే, హైదరాబాద్ సమస్యాపరిష్కారమునుగూర్చి పెక్కు ఉపన్యాసముల నిప్పించి తమ దైవభక్తితోపాటు దేశభక్తిని కూడ ప్రకటించిరి. ఇంతియేగాక అక్టోబరు 2 వ తేదీనుండి ప్రారంభమైన గాంధి జన్మోత్సవ సంరంభమున విజయవాడ క్రొత్తగుళ్ళలో అక్టోబరు 10వ తేదీన జరిగిన గాంధిభగవానుని రథోత్సవ పూజాకాలమందు శ్రీస్వాములవారు గాంధి జాతీయ స్మారకనిధికి రు 116 విరాళమును సమర్పించి తమ సందేశమును

తమ శిష్యునిచే చదివించిరి శ్రీవారి ముఖ్యశిష్యులలో కొం దరు ఇదివరలో గాంధిమహాత్ముని అసహాయోద్యమున చేరి కారాగారాది శిక్షలకు బాల్పడి దేశమున రాజకీయ విప్లవమునకు చేయూతనిచ్చి మన రాజ్యమును బ్రిటీషుచక్రవర్తి హస్తములనుండి గుంజుకొని స్వవశముచేసికొనియు 1947 సం॥ అగష్టు 15 వ తేదిన ప్రారంభోత్సవము కావింపబడిన భారత స్వతంత్ర్య సంపాదనమును సమకూర్చినవారైరి.

సంక్షేపముగ చెప్పవలెనన్న స్వామి ఆచరణ పూర్వక విప్లవ వాదియే గాని కపుడు గట్టి అభివృద్ధి నిరోధక పూర్వ సాంప్రదాయములకు వశంవదుడై కేవల స్వప్న జగత్తులో సంచరించు ఆదర్శవాదిమాత్రము కాదు. దైవముకొఱకును దేశము కొఱకును సమానముగ పాటుపడి అవసరమైనప్పుడు ఈ వాస్తవిక జగత్తుతో సంశ్లేషముగ, సంబంధము కలిగించు కొనుచు స్వామి రామానంద తీర్థ, ఆచార్య భవ్వాలీవంటి మహాపురుషుల మాదిరి లోక సంగ్రహ కార్యమునకు గడంగు చున్న మహాప్రవక్త ఈ స్వామి.

ఈస్వామి విజయవాడయందు వేంచేసియున్న చాతు ర్మాస్య కాలములో ఆంధ్రదేశ మూరు మూలలనుండి సహ [illegible] వేలాది ప్రజలు నిజాం మైసూరు రాష్ట్రములనుండి [illegible] స్వామి సన్నిధికి ఆకర్షింపబడినవారై శ్రీ సద్గురువులవారి బోధామృతమును చైతన్య శక్తి శ్రీ వారి పాదసేవామూల్య [illegible] సహించిన వారై చిత్త శాంత్యానందో [illegible]

[illegible]

అ ఖ ం డ స న్మా న ము

శ్రీ స్వాములవారి చాతుర్మాస్య దీక్ష సమాప్తియైన వెంటనే అనగ నవంబరు 14 వ తేదీన విజయవాడ వర్తక సంఘ మహాజనులు శ్రో త్రీయుల్ళలో శ్రీవారికి అఖండ సన్మానము నొసంగి పెద్దఎత్తులు మహోత్సవమును జరిపిరి. ఇందు నిమిత్తము జరిగిన బహిరంగసభకు విజయవాడ పురపాలక సంఘాధ్యక్షులు డాక్టరు T V చలపతిరావు గారు అధ్యక్షులుగ నుండి కార్యక్రమమును విజయవంతముగ జరిపిరి. ప్రేక్షక మహాజనం, స్త్రీ పురుషులు తండోప తండములుగా హాజరైరి జనసంకీర్ణ మగుటచే అనేకులు బైట నిలిచి పోవలసి వచ్చెను. మున్సిపల్ వైస్ చేయిర్మన్ శ్రీ కాకరప ర్తి భావనారాయణ శ్రేష్టిగారు శ్రీస్వామిజీ కావించిన అఖండసేవకు కృతజ్ఞాతా పూర్వకముగ విజయవాడ వర్తకసంఘ మహాజనుల తరపున రు 558 నిధితో గూడిన త్రివర్ణ ఖాది కోశమును స్వామికి బహూకరించిరి.

శ్రీ స్వాములవారి ఆదర్శములు, సాధనోపాయములు యోగశక్తి సామర్థ్యములు తపోమహిమ, సేవాపరత్వము ఇత్యాది విషయములను ప్రస్తుతించుచు, ఒకటి విజయవాడ వర్తకసంఘ మహాజనుల తరపునను రెండవది, భారతీయ వైశ్య పత్రికా సంపాదకీయ వర్గము తరపునను రెండు పెద్దఎత్తులు వినతి పత్రములు సమర్పింపబడెను.

కై త్ర యా త్ర ము గిం పు

తమ యుద్యమమునకు సర్వవిధముల సహాయపడిన వారందరికిని శ్రీ స్వాములవారు కృతజ్ఞతా పూర్వక ఆశీస్సుల

ననుగ్రహించి తమ ప్రేమ సుహృద్భావ సందేశమును సర్వ జనులకును అందజేసిరి. తుదిదినమున బీదలకు పుష్కలముగా అన్న ప్రదానమును జరిపించి నవంబరు 17 వ తేది రాత్రి భక్తబృంద శిష్య వర్గసమేతముగ ప్రజల ఆనంద విజయధ్వానముల మధ్య సంతోష తరంగ తాడితులై శ్రీ స్వామీజీ విజయవాడ పురమునుండి బయలుదేరి స్వస్థానమగు శ్రీవ్యాసాశ్రమోన్ముఖులైరి.

స్వామిని సాగనంపుటకై అసంఖ్యాకులగు మిత్రులు, అభిమానులు రైలుస్టేషనుయొద్ద సమి కూడిరి. విజయవాడ మ్యునిసిపల్ చెయిర్మన్ డాక్టరు. టి. వి. యస్. చలపతిరావు గారు, మరి కొందరు స్థానిక మిత్రులు రైలు కంపార్టుమెంటు లోనికి పోయి స్వామిజీకి పుష్పాంజలులు సమర్పించి పాదనాచరణము కావించిరి.

అంత్యవాక్యములు

సాధకుల కర్తవ్యమును గూర్చి సారభూతమై సూత్రప్రాయముగ స్వామిజీ చేసిన అభిభాషణము వినదగియున్నది.

“రోగ నివారణకు ఔషధ సేవ మాత్రము చాలదు కాని పథ్యముకూడా కడు శ్రద్ధతో జరుగవలెను”

అనగ వాచా వేదాంతము నిష్ప్రయోజనము. సుశీలముతో గూడిన క్రమసాధనానుష్ఠానమే ఫలప్రదము, అను గూఢార్థము స్వామిజీ రొసంగిన అంత్యవాక్యము[illegible] యున్నట్లు పలువురు గ్రహించిరి. ఇంతటితో [illegible]

కూసినది. గార్డు బిగిల్ ఊదినాడు. రైలు కదిలినది. స్వామికి అందరు అంత్యనమస్కారములు చేసిరి. సద్గురు మలయాళ స్వామికి జయ్ అను జయనినాదములు వినబడినవి. స్వామిజీ తమ చైత్రయాత్రలు ముగించి విజయోత్సాహముతో విజయవాడను విడిచి వెళ్ళిరి. ఈ విజయమున కంతకును సాధురక్షకుండగు సర్వేశ్వరుడే కారణ భూతుడు.

శివాయనమః ఓమ్
ఓమ్ నమశ్శివాయ
సర్వేజనా స్సుఖినోభవన్తు
ఓమ్ తత్సత్

ఓం

మానవుని వైదిక జీవనము

(Man's Living on Vedic Lines)

విజయవాడ పావన కృష్ణానదీతీరస్థ కృష్ణలంకలో అధునిక కృష్ణద్వైపాయను డనందగిన శ్రీ మహర్షి మలయాళస్వాముల వారి చాతుర్మాస్యమహాయాగ ఆశ్రమ కుటీరమునందు 8-8-1948 తేది ఆదివారం సాయంత్రము గం॥4 లకు బ్రహ్మశ్రీ తూనుగుంట్ల రామస్వామిగుప్త బి ఏ., బి.యల్.గా రొసంగిన ఉపన్యాస సారము :

తీర్థయాత్ర జరుపుకొనువారికి యాత్రీక మార్గదర్శిని (Traveller's guide) అను గ్రంథమెట్లు అవసరమో అట్లనే జీవయాత్రచేయు సకలజీవులకు వేదము (Science of self) ముఖ్యముగా కావలసియున్నది భౌతిక పదార్థమును గురించి తెలుపునది భౌతికశాస్త్రము (Material Science) ప్రాణ వృద్ధినిగురించి బోధించునది జీవశాస్త్రము (Bialogical Science) మన స్తత్వమునుగూర్చి తెల్పునది యోగశాస్త్రము (Psychological Science) ఆత్మనుగురించి వివరించునది బ్రహ్మవిద్య లేక (SPiritual Science or Science of self) పైనదెల్పిన సర్వవిషయములను తెల్పునది వేదము (The Science of all Sciences) కాన జీవుడు కావించు జీవయాత్రకు వేదము అత్యంతావసరమని వేరుగ జెప్పనక్కర లేదు.

జీవుడు (Soul) తన జీవయాత్రను ఎక్కడనుండి ప్రారంభించి, ఎక్కడకు ముగించుచున్నాడు ? "I Slept in stone, I

dreamt in the mineral, I half awoke in the vegetable, I fully awoke in the animal, and I realised God in man" అనగా జీవుడు పాషాణమునందు కొంతకాలమును, లోహములయందు కొంతకాలమును, స్థావరములయందు కొంతకాలమును పశుపక్ష్యాదులయందు కొంతకాలమును అజ్ఞాతదశను గడుపుచువచ్చి తుదకు మానవునియందు పరిపూర్ణ జ్ఞానమునొంది బ్రహ్మైక్యము నందుచున్నాడు.

మానవదశకు పూర్వము జీవుడు అస్వతంత్రుడు. అందుచే అతనికి బాధ్యతలు లేవు. హక్కులు లేవు. ధర్మాధర్మములను గ్రహించలేని స్థితియందుండుటచే పుణ్యాపాపములను దెలుపు కర్మసిద్ధాంతము (The law of Karma) అతని కన్వయించదు. కాని ధర్మాధర్మములను, పుణ్యాపాపములను, జన్మమృత్యువులను, సంసార బంధవిముక్తిని గ్రహింపజేయు బుద్ధి (Intellect) విజ్ఞానము, అను ఉపకరణము మానవునియందు మాత్రమే ప్రసాదింపబడినది. ఈవిజ్ఞానబలము, ఈబుద్ధిచాతుర్యము చేతనే మానవుడు తన జీవయాత్రను సవ్యముగ కొనసాగించవలసియున్నాడు. హిమాలయప్రాంత బదరీనారాయణ తీర్థమునకు యాత్రచేయువానికి తనమార్గమున ప్రయాణము చేయుటకు (1) రథము (2) దానినినడుపుగుర్రములు (3) ఆగుర్రములకు పగ్గములు (4) ఆపగ్గములను పట్టుకొనుసారథియు ఎట్లవసరమో అట్లనేవిష్ణులోకమునకు ప్రయాణముచేయదలచినజీవునకు శబ్దాది విషయమార్గమున ఉపకరించు (1) దేహము అను రథమును (2) ఇంద్రియములను గుర్రములును (3) మనస్సుఅను పగ్గమును (4) బుద్ధియను సారథియుఅవసరం

అయితే తీర్థయాత్రప్రయాణమునందు రొయొక్కడుసారథి మాత్రమే జాగరూకుడై, అప్రమత్తుడై తన చేతిలోని (Traveller's guide) ననుసరించి నైపుణ్యముతో తన రథమును నడిపినయెడల యెట్లు గమ్యస్థానమునకు సులభముగ చేరగలడో అట్లనే విష్ణులోక యాత్రికుడైన జీవుడు తన హస్తమందలి వేద శాస్త్రము అను (Life guide) ననుసరించి జీవయాత్రను నేర్పుతో జరుపుకొనుచో తన లక్ష్యమైన విష్ణులోక ప్రాప్తిని సులభముగ నొందగలడు "విజ్ఞాన సారథిర్యస్తు మనః ప్రగ్రహవాన్నరః । సోఽధ్వనః పారమాప్నోతి, తద్విష్ణోః పరమమ్ పదమ్॥ ఈవేదవాక్యము పైన తెల్పిన భావమును ధృవపరచుచున్నది.

జీవులకు (Life guide) అయినవేదము నాలుగు భాగములుగ నున్నది. మానవుని జీవితము సహితము నాలుగు దశలుగ నున్నది. వేదమురొయొక్క నాలుగు భాగములేవన : (1) సంహిత, (2) బ్రాహ్మణము, (3) ఆరణ్యము, (4) ఉపనిషత్తులు, అట్లనే మానవుని జీవితదశలు (1) బ్రహ్మచర్యము (Student life) (2) గార్హస్థ్యము (Housheldor' life) (3) వానప్రస్థము (Hermit's life), (4) సన్యాసము (Life of absolute renunciation and realisation) ఈనాలుగు జీవిత దశలును, వేదమురొయొక్క నాలుగుభాగములకు సామ్యము కాన్పించుచున్నది. కాన మానవునకు వేదము సాంగోపాంగముగ, అధ్యేతవ్యమగుచున్నది. పవిత్ర భారతభూమియందు జన్మించి, సకాలోపనయనము ద్వారా ద్విజత్వమును, వేదాధ్యయనము వలన [illegible] బడసిన పురుషుని బ్రహ్మ[illegible]

వేదమూర్తి అని సంబోధించు యాచార సాంప్రదాయము నేటికిని నిలిచివున్నది.

అధునికయుగమున నవనాగరికులమని చెప్పుకొను పాశ్చాత్యులును వీరిమాయకు లోబడిన కొందరు ప్రాచ్యదేశీయులును దేహసుఖమే పరమావధియని భావించి అందుకై ధనదేవత నారాధించుచున్నారు. వీరు దేహాభిమానమును పెంపొందించు స్వజాత్యహంకారము, స్వమతాభిమానము, పరమతద్వేషము, స్వార్థపరత్వము మున్నగు నీచగుణములకు వశవర్తులై పరధనాపహరణ, పరరాజ్యాక్రమణ పరస్త్రీ యపహరణ, గృహ దహన, ప్రాణహింసాది చర్యలకు పాల్పడి లోకవిధ్వంసకర మానవపీడాకర కార్యముల కుపయోగించు అటంశక్తి (Atom Power) నొకదానిని సృష్టించి, దానిని జూపి అమాయకులను బెదరించి తమ యభీష్టసిద్ధి నొందింపయత్నించుచు ప్రస్తుత ప్రపంచమున కల్లోలమును అశాంతిని రేకెత్తించుచున్నారు, ఈ యాటంశక్తి యనురాక్షసి ఇప్పుడు సర్వత్ర వీరవిహారమును స్వేచ్ఛాతాండవమును జరుపుచున్నది. దీని నెదుర్కొనుటకు మానవునియందుగల ఆత్మశక్తి యొక్కటితప్ప అన్యమేదియు లేదని మన పూజ్యబాపూజీ మహాత్మాగాంధి ఇదివరకనేకసార్లు ప్రపంచమునకు బోధించిన పరమసత్యమునే తిరిగి నేడు విజ్ఞానవేత్తలు ప్రపంచశాంతి ప్రియులునగు ప్రాక్ప్రతీచీ దేశమహనీయులు ఎలుగెత్తిచాటుచున్నారు.

వీరిలో భారతరాజ్యాంగ పరిషదధ్యక్షులు కాంగ్రెసు మహాసభాధిపతియు నగు బాబూరాజేంద్రప్రసాద్, ఇండొనీషియా ప్రజాప్రభుత్వ[illegible] డాక్టరు సోకర్ణో, బ్రిటిషు

ప్రభుత్వామాత్య పుంగవులు పెథిక్ లారెన్సు క్లిమెంటు అట్లీ విజ్ఞానశాస్త్ర పరిశోధకులును, ప్రఖ్యాత నోబిల్ బహుమతి పరిగ్రహీతయునగు సర్. సి. వి. రామన్ మున్నగు సుప్రసిద్ధ నాయకులు 'పశుబలాన్ని ఆత్మబలముతో నెదుర్కొనడమే స్వాతంత్రసముపార్జనమునకును ప్రపంచప్రజా రక్షణమునకును ఏకైకమార్గము' అని ఉద్ఘోషించి యున్నారు. అయితే ఈ యాటంశక్తిని నిరోధించి ప్రపంచశాశ్వత శాంతిని సమకూర్చ గల ఆత్మశక్తి ఎట్లు లభ్యము కాగలదను ప్రశ్న నిలిచియున్నది. ఆర్ష వేదవిజ్ఞాన బ్రహ్మవిద్యా ప్రచారమువలనను సమష్టి భగవ ప్రార్థన ధ్యానాదుల వలనను ఇయ్యది సాధ్యమగునని విశ్వ సించిన శ్రీమహర్షి మలయాళస్వాములవారు ప్రస్తుతము ఈ కృష్ణలంకలో చాతుర్మాస్య మహాయాగమును జరుపుచు కాంగ్రెసు మహాసభవారు తలపెట్టిన నవభారత నిర్మాణకార్య క్రమమునకు ఆర్ష సాంప్రదాయ పద్ధతి ననురించి ఎంతయో కృషిచేయు చున్నారు.

అట్లనే రజాకార్లు స్త్రీలపైన జరిపిన అత్యాచారాలను గురించి తెలిసికొనిన ఆచార భన్సాలీ నైజాం గ్రామములలో తన పర్యటన కార్యక్రమాన్ని కొనసాగించి మహిళల మాన రక్షణార్థము తాను అసువుల నైనను వీడుతానని సంకల్పించి, ఆ మురణ నిరాహారదీక్షను గైకొనుచున్నారు.

వేదము ఒక ప్రత్యేక మతమునకు మాత్రమే సంబంధిం చినది కాదు. సూర్యరశ్మిని వర్షజలమును పొందుటకు జాతిమత భేదములు లేక సర్వభూతకోటియు హక్కు కలిగియున్నట్లే వేదము. (Science of all Sciences) అంటిలి విజ్ఞానము.

అందరి అందుబాటులో నుండవలెను. వేదమును అంధ విశ్వాసముతో గాని మూఢభక్తితోగాని ఎవరును స్వీకరింపరాదు. అట్లనే దైవమునుగాని, గురువునుగాని మతమునుగాని ఆయా భక్తులు శిష్యులు, మతస్థులు అవశ్యముగా నమ్మితీరవలెననెడి నిర్బంధ ముండరాదు. బుద్ధికి స్వతంత్రాలోచనశక్తి యుండవలెను. దానినినిర్బంధముచేగాని,మూఢ్యముచేగాని నశింపచేయుట భావదాస్యమునకు దారితీసి మానవుని పశుత్వమునకీడ్చును. ఒక శాస్త్రముగాని మతముగాని గురువుగాని సత్యమునే బోధించుచున్న యెడల ఆ సత్యము మానవుని విచారదృష్టికిని తర్కబుద్ధికిని హేతు దృష్టాంత పూర్వకముగ (Through Scientific method) సాధ్యమైన మేరకు గ్రహింప గలుగనట్లు చేయగలిగినప్పుడే ఆ గురువునందును ఆశాస్త్రమునందును సాధకులకు నిజమైన విశ్వాసము యదార్థమై, స్థిరమైనట్టి అచంచల భక్తి యుద్భవించును. కాని విజ్ఞాన శాస్త్రాభ్యాసకులు, (Practical sciencestudents) ఆసైన్సు బోధించు విధానమును తు.చ. తప్పకుండ ప్రయోగశాల (Laboratory) లో ప్రయోగములను సాధించి తీరవలెననెడి నిర్బంధమున్నట్లే వేద శాస్త్ర సాధకులు వేదము బోధించు ప్రక్రియల ననుసరించి తమ జీవితములను సంస్కరించుకొనవలెననెడి నిర్బంధముగలదు. అప్పుడు మాత్రమే లక్ష్యసిద్ధి కలిగి వేదము సైన్సు(Science) యనే నిజమైన విశ్వాసమునకు పాత్రమగుచున్నది.

అవతారపురుషుడగు గౌతమ బుద్ధుడు వేదమును ప్రమాణముగ నంగీకరించక పోయినను వేదప్రతిపాదితములగు కరుణ సత్యము, సమత్వము, ఇంద్రియనిగ్రహము, చిత్తని రోధము

శౌచము, ఆహార విహార నియమము ఇత్యాది నియమము లను ఆచరించి భోగములను వర్జించి విరాగియై ఏకాంత నిర్జనా రణ్య ప్రదేశమున బహుకాలము తపశ్చర్య జరిపి వేదలక్ష్య మగు నిర్వాణ నిలయమును పొంది ప్రపంచము నందలి ప్రధాన మతములలో అగ్రస్థానము వహించిన బౌద్ధమతమునకు స్థాప నాచార్యుడు కాగలిగెనుగదా! అట్టివానిని గూర్చి ఈతడు వేదబాహ్యుడనియు, నాస్తికుడనియు పలుకు వారి సాహస మెట్టిది? వేదము ప్రతిపాదించుచున్నదని తెలుపు పశుహింసా భాగమునే ఆతడు ప్రమాణముగ గ్రహించలేదు. అతడేల జీవకారణ్యముగల ప్రతి మానవుడును, హింసావాదులు ప్రతి పాదించు అర్థమును సమర్థింపజాలరు.

భావిప్రపంచ నిర్మాతలును వసుధైక ప్రభుత్వమును వాంఛించవారును తమ తప్సితములు నెరవేర వలెనన్న తమ వ్యవస్థను వేద ప్రతిపాదిత అహింసాసత్యధర్మ పునాదులపైననే ప్రతిష్ఠించుట కర్తవ్యమని గ్రహించవలసి యున్నారు.

మానవుని వైదిక జీవనము అనువిషయమునుగూర్చి సమగ్రముగ తెలుపుటకు అయిదు లేక ఆరు ఉపన్యాసములు జరుగవలసి యున్నవి. ప్రస్తుత ఉపన్యాసము ఉపోద్ఘాతము మాత్రమే అయియున్నందున తక్కిన యుపన్యాసములు అవ కాశము తటస్థించినప్పుడెల్ల వరుసగ జరుగ గలవు. ఈశ్వరు డనుగ్రహించుగాక సర్వేజనాస్సుఖినోభవను!

ఓం తత్సత్.

శ్రీ మహర్షి మలయాళస్వాములవారి చాతుర్మాస్య
మహాయాగ ఆశ్రమమునందు జరిగిన

విజయోత్సవము

సమష్టి ప్రార్థన—బహిరంగసభ

అధ్యక్షులు: స్వామివిద్యాప్రకాశానంద, బి. ఏ.,

నిజాంరాష్ట్ర దాస్యవిముక్తిద్వారా రజాకార్ల పీడను తొలగించి మన దేశమునకు శాంతిభద్రతలను ప్రసాదించినందుకై భగవానుని యెడ మనకృతజ్ఞతను తెలుపు సమష్టి ప్రార్థన పూజా భజనాదులు 26-9-48 తేది ఆదివారం రోజున విజయవాడ కృష్ణలంకలోని శ్రీమహర్షి మలయాళ స్వాములవారి చాతుర్మాస్య మహాయాగ ఆశ్రమమునందు యతివరేణ్యులు భక్తశిఖామణులు, శిష్య బృందము ప్రేక్షక మహాజనులు మున్నగు వారందరు శ్రద్ధాభక్తులతో జరిపియుండిరి. ఆరోజు సాయంత్రము అచ్చట బహిరంగసభ జరిగియుండెను. ఆసభకు శ్రీ మహర్షి మలయాళ స్వాములవారి ప్రియశిష్యులును పూర్వాశ్రమమున బ్రహ్మశ్రీ తూనుగుంట రామస్వామిగుప్తగారి సుపుత్రులునగు శ్రీస్వామి విద్యాప్రకాశానంద బి.ఏ.వారు అధ్యక్షత వహించిరి. ఆసభాసమయమునకు ఆకాశమున వాయుమండలము మేఘావృతంబై గంభీర వర్షధ్వనుల భీభత్సుతో కుంభవృష్టిగా వర్షపాతము సంభవించినను ఆ సాయంత్రం 4 గంటల నిర్ణీత

కాలమునకు పూర్వమే పురముయొక్క నానా ప్రాంతములనుండి ప్రేక్షకులు తండోపతండములుగ వచ్చి చేరి అతివిశాలమైన ఆశ్రమప్రార్థనా మందిరము నాక్రమించియుండుటచే సభాస్థలము క్రిక్కిరిసి అతి సంకీర్ణముగనుండెను. ఈ వర్షపాతమువలన సభా కార్యమునకెట్టి భంగపాటును జరిగియుండలేదు. కాని మరి కొందరు వందలాది ప్రజ సభాప్రదేశమునకు ప్రయాణమై యున్న రెండు మైళ్ళదూరమున నున్న పురములోనే, నిలిచిపోయి ప్రతాశులు కావలసివచ్చుట మాత్రము విచారణీయము. సభా కార్యక్రమము మహాప్రశాంతముగను అతిగంభీరముగను జరిగియుండుట ముదావహము. భావపూరితోపన్యాసములు జరిగి ప్రేక్షకుల స్వాంతములు భక్త్యుత్సాహములచే ఉత్తేజితములాయెను.

శ్రీమతి ఇలింద్రపసరోజినీదేవిగారి హిందీ జాతీయగీతముతో సభ ఉపక్రమింపబడెను. భారతీయవైశ్య ప్రతిశాధిపతి శ్రీ అక్కుపరపు సుబ్బారావుగుప్తగారు అధ్యక్షులవారిని సభవారికి ప్రతిపాదనము చేసిరి. "అంతట శ్రీ ఆదుమళ్ళ సుబ్బారెడ్డిగారు ఆ ప్రతిపాదనను బలపర్చిరి.

నిజాంప్రజాసమరము

పిమ్మట శ్రీ తూనుగుంట్ల రామస్వామిగుప్తగారు "నిజాం ప్రజాసమర విజయము" అను విషయమునుగూర్చి ఉపన్యసించుచు, ఇట్లు నుడివిరి.

పూర్వకాలమున కూడ, రాజకీయ యుద్ధములు [illegible] క్షేత్రమున జరిగియుండుట చరిత్రప్రసిద్ధము. అప్పటియుద్ధ[illegible]

రాజులకు రాజులకుమధ్యమాత్రమే జరుగుట తటస్థించినది. కాని ఆధునిక కాలమున రాజకీయసమరములు ప్రజలకు ప్రభువులకు మధ్యనే చెలరేగవలసిన పరిస్థితు లుత్పన్నములయ్యెను. రాజు నిజముగ దైవాంశసంభూతుడై ధర్మ పరిపాలనము చేయుచు ప్రజలను తన స్వంత బిడ్డలవలె పరిగణించి పాలించిన రోజులలో ప్రజలు రాజాధికారమునకై పెనుగులాడలేదు.

ప్రజానాం వినయాధానా, ద్రక్షణా ద్భరణాదపి । సపితా
పితరస్తాసాం కేవలం జన్మ హేతవః॥

ఈ యాదర్శముతో ప్రజలకు కడుపునిండ అన్నము, ఒంటినిండ వస్త్రము, తలదాచుకొనుటకు గృహము, ధర్మాధర్మములను దెలుపు విద్య ఇట్టి ప్రాథమిక జీవితావసరములను రాజులు కలిగించినంత కాలము ప్రజలు సంతుష్టమానసులై ఆందోళన చెందలేదు. ఇటీవల అర్థశతాబ్ద పైకాలమునుండి మన దేశములో బ్రిటీషు పరిపాలన అధ్వాన్నముగనుండి క్రమముగ ప్రజాపీడాకరముగ పరిణమించెను. అంతట ప్రజానీకమున అసంతృప్తి ఆందోళన చెలరేగెను.

దీనిఫలితముగ 1885 సంవత్సరమున అఖిలభారత కాంగ్రెసు మహాసభ స్థాపింపబడి, తన్మూలమున ప్రభుత్వమునకు ప్రజాభీష్టములను గూర్చి సభాతీర్మానములు అసమ్మతులు, విన్నపములు ఇత్యాది ప్రార్థనాపూర్వక, యాచనారూప నివేదికల నంపుకొనుట ద్వారా ప్రజలు ఆందోళన ప్రారంభించిరి. ఈ రూపకల్పనకు [illegible] శ్రీ గోపాలకృష్ణ [illegible] మహాశయుడు. వీరి [illegible]

సంపన్నుడు. ప్రభువుయొక్క అనుగ్రహమును ప్రార్థనాపూర్వకముగ సంపాదించి ప్రజలు శాంతి సుఖములను బడయవలసియున్నారు. ఇది మితవాదమతము. ఈ మతస్థులు తమ ఆందోళన ఫలితముగ ప్రభువులదృష్టిని ప్రజల వైపునకు కొంచెము మరలింపగలిగిరి. ఈజగ మంతయు బ్రహ్మమయమని నమ్మిన వారు, జగత్తులోని ప్రతి వ్యవహారమునందును ఈశ్వర క్రీడా విలాసమును గ్రహించుట నేర్చుకొనవలసియున్నారు.

రాజ్యాంగవిధాన క్రమ పరిణామమున మితవాదమతము ప్రథమ సోపానమైన చందమున వేదాంత విచారక్రమ పరిణామమునందు ద్వైత సిద్ధాంతము మొదటిమెట్టు అనదగియున్నది. ద్వైతులు భగవంతుడు రాజువలె సర్వశక్తి సంపన్నుడనియు జీవులు ఆయనకు భృత్యులవలె భక్తిపూర్వక ప్రార్థనలు ఉపచారములు సల్పి ఆయన అనుగ్రహమునకు పాత్రులై బ్రతుకవలసి యున్నారు.

ఇకను రాజ్యాంగమున ద్వితీయ సోపానము తీవ్రవాదము. దీని స్థాపనాచార్యుడు లోకమాన్య బాలగంగాధర తిలక్ మహాశయుడు-ప్రభువుల దయాదాక్షిణ్యములపై ప్రజలు ఆధారపడ నక్కరలేదనియు స్వారాజ్యము ప్రజల జన్మహక్కు అనియు ప్రజలు ప్రభువులతో సమానాధికారులనియు, ప్రజల నుండి ప్రజలచే నెన్నుకొనబడు వారే ప్రభుస్థానీయులనియు, తిలక్ గారి సిద్ధాంతము. కాంగ్రెసు మహాసభ వీరి యుద్ధ్వర్యమున ప్రభుత్వముపై యొత్తిడిచేసి వారిని యొప్పించి అనేక రాజకీయాధికారములను సంపాదించెను. వేదాంత విచార

మున ఈతీవ్రవాదము విశిష్టాద్వైత రూపము దాల్చెను. ఈసిద్ధాంతము ననుసరించి జీవుడు భగవంతునకు దాసుడు కాడు. భగవంతునితో తుల్యాధికారముగల అతని యంశమే యనియు అది జన్మతః ప్రాప్తించినదే యనియు అంశమై యున్నందున భగవంతుని శక్తి సామర్థ్యములు జీవునియందు అసంపూర్ణముగ మాత్రమే యున్నందునఁ సారూప్య సిద్ధి కొరకు. జీవుడు ఉపాస నాదులచే పాటుపడవలసి యున్నా డనియు, విశిష్టాద్వైత వాదము.

ఇకను రాజ్యాంగ పరిణామమున చరమ సోపాన నిర్మాత మోహన్‌దాస్ కరంచంద గాంధి మహాత్ముడు ఈయన సిద్ధాంతము ప్రజాప్రతినిధిగాక అన్యుడెవ్వడేని ప్రభువుగా నుండినచో అతనిని శీఘ్రముగా సింహాసనా భ్రష్టుని చేసి, ఆస్థానమును ప్రజాప్రతినిధి ఆక్రమించి ప్రభుత్వమును చెలాయించుటయే కర్తవ్యమని తెలుపును. అయితే ప్రభువును పదభ్రష్టుని చేయుటలో సత్య అహింసలకు విరుద్ధముగ కృషిచేయుట తగదు. Non coperatin (సహాయ నిరాకరణము) Passive Resistance సత్యాగ్రహము) ఈ రాయుధద్వయముచే ప్రభుత్వమును స్తంభింపచేసి పరప్రభువును స్వస్థానమునకు ఇచ్ఛాపూర్వకముగ సాగనంపుటయే ప్రధాన మార్గము. ఆప్రకారముగఅహింసాయుద్ధమున మహాత్ముడు ప్రజలను సురక్షితులుగనొనర్చి ప్రజలయందు నిద్రాణమై యున్న స్వపరిపాలనాశక్తిని జాగృత్తమొనర్చి సత్యాహింసా ఆయుధమును ప్రయోగించిQuit India భారతదేశమునుండి వెడలుము అని ప్రభువునకాజ్ఞాపించెను. ఈఆజ్ఞను బ్రిటిషు

ప్రభుత్వ శిరసావహించి తనపార్లమెంటు మహాసభలో ఆ ప్రకారము వెడలిపోయెదనని తీర్మానమును కావించుకొని యుండెను రవియస్తమింపనిఅఖండబ్రిటిషు సామ్రాట్ 1947 సం 15వ ఆగష్టు అర్ధరాత్రితన సర్వాధికారములను భారత ప్రజా ప్రతినిధి జవాహర్‌లాల్ నెహ్రూకు సమర్పించి మాటముల్లె తీసుకొని సంతోషముతో వెడలిపోయెను. ఇట్టి అహింసా విప్లవము సృష్టిలో అపూర్వము.

వేదాంత విచారమున ఈచరమ సిద్ధాంతము నంగీకరించినవారు అద్వైతులు. వీరి సిద్ధాంతమున జీవునికంటె అన్యముగా ఈశ్వరుడు లేడు. ప్రతిజీవుడు స్వతస్సిద్ధముగ సర్వశక్తి సంపన్నుడగు పరమాత్మయేయగును. అజ్ఞానావరణముచే జీవుడు తానుబద్ధుడనని భ్రమించి దుఃఖసారమునునుభవించుచున్నాడు, వేదాంత ప్రతిపాదిత మహావాక్యార్థమును సద్గురుసన్నిధియందు సాధనచతుష్టయ సంపన్నాధికారియగు జీవుడు శ్రవణాదులనభ్యసించుటచే, అజ్ఞానావరణము సమూలముగ ఛేదింపబడి, తానే బ్రహ్మమని తెలిసి బ్రహ్మమగుచున్నాడు.

ఇట్లు మన మాతృభూమియగు భరతఖండము స్వరాజ్యమును సంపాదించినను, దీని హృదయ స్థానమైన నిజాం రాష్ట్రీయము స్వేచ్ఛా స్వాతంత్ర్యములు లేక నిజాం నిరంకుశాధికారముక్రింద ప్రజలు క్రుంగి కృశించిపోవుచున్నారు. మరియు రజాకార్లు అను మహమ్మదీయుల [illegible] పేరులైన అమానుష [illegible], హత్య, దోపిడి, మానభంగ [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. నిజాం [illegible]

సహితం బంధించి, మంత్రివర్గమును వశపరచుకొని, యుద్ధ సన్నద్ధులై అమానుష వీరవిహార వికటాట్టహాస మొనరుచుచున్నారు.

ఇండియాలో ఏ కాంగ్రెసు సిద్ధాంతముల ననుసరించి ప్రజానీకము బ్రిటిషు ప్రభుత్వ దాస్య విముక్తి నొందెనో ఆ కాంగ్రెసు సిద్ధాంతముల ననుసరించియే నైజాం ప్రజలు స్టేటు కాంగ్రెసు స్థాపించి ప్రభుత్వ స్థాపనకై శ్రీ స్వామి రామానంద తీర్థులవారి యధ్వర్యమున కృషి చేయుచుండిరి. రజాకార్లు రాక్షసులు నిజాం ప్రజలను హింసించుటయేగాక, ఇండియా సరిహద్దులపైకూడా దండయాత్రలుచేసి భారతీయులను బాధించుచుండిరి. ఇండియాప్రభుత్వం, రాయబారములు జరిపినది. శాంతినికోరి, ఎంతెంతో సహనము చూపినది. కాని ఈసహనమును రజాకార్లు కేవలం బలహీనతక్రింద జమ కట్టుకొని మరింత చెలరేగినారు. పాపము ఫలించినగాని పాప ఫలము చేకూరదు. Action and Reaction are equal and opposite ఎవరు ఏకర్మ నొనర్చెదరో ఆకర్మ ఫలమును తిరిగి వారే అనుభవించెదరు. ఈ ప్రకృతి సూత్రము అనుల్లంఘనీయము.

ఈ మహాపాపచర్యలకు మూల ప్రేరకుడు, మహోన్మాదుడు, జనాబ్ జిన్నా ఘోరవ్యాధికి బలియై మృత్యువాతబడినాడు. అతడు మరణించిన ఉత్తరక్షణమే ఇండియాసేన నిజాం రాష్ట్రమునకు [illegible] సేనావాహినులతోడ నిజాంపై హఠాత్తుగ దండెత్తివచ్చి, నిజామును, [illegible]

పాలక వర్గమును, రజాకార్ ముఠాను, పద్మవ్యూహమున దిగ్భ్రమన మొనర్చగా నవాబు గత్యంతరము లేక సెప్టెంబరు 17 వ తేదీ శనివారంనాడు శ్వేత పతాకము నెత్తి ఇండియా సేనాధిపతికి శరణాగతుడు కావలసి వచ్చెను.

ఈవిజయువార్త ఖండఖండాంతరములకు రేడియో ప్రసారము చేయబడెను. రజాకార్లు భయపెట్టినట్లు ఎట్టి మతకల్లహములుగాని భీభత్సముగాని జరుగకయే నిజాంరాష్ట్రమున హిందూముస్లిం ప్రజల సహాయముతో మన సేనాధిపతులు ప్రశాంత తాత్కాలిక ప్రభుత్వమును నెలకొల్పి రజాకార్ ముఠాలను పట్టిబంధించి వారి నాయకుడు కాశీం రజ్వీని పట్టి చేతులకు కాళ్ళకు సంకెలలు తగిలించి ఢిల్లీలోని లాల్ ఖిల్లాలో యుద్ధనేరస్థుడుగ బంధించిరి. క్రమముగ శాంతి భద్రతలు చేకూరుచున్నవి. ప్రజల ముఖ కమలములు ఆనందముచే వికాసము నొందుచున్నవి. కాందిశీక జనము తిరిగి స్వస్థానమునకు చేరుకొనుచున్నారు.

ఇదియంతయు శిష్టరక్షణము దుష్టశిక్షణము చేయు సర్వేశ్వరుని కృపయనుటకు సందియము లేదు. కాని పాకిస్థాన్ చే ప్రారంభింపబడిన కాశ్మీరు దురాక్రమణ పీడ ఇంకను పూర్తిగా వైదొలగలేదు. అంతర్జాతీయముగ పాకిస్థాను నీతి బలము సన్నగిలుచున్నది. ఇండియా ప్రభుత్వముయొక్క సత్యసంధత్వము ఋజుత్వము క్రమముగ లోకదృష్టి నాకర్షించుచున్నవి. త్వరలో మనకు కాశ్మీరు విజయము సిద్ధించుట తథ్యము.

ఆతరుణము మనకును చూపుమేరలోనున్నది. కాని గాంధి సూత్రముల ననుసరించి పరిపాలనము సాగించుచున్న మన స్వేచ్ఛా ప్రభుత్వమును ప్రజలందరు జాతిమత వర్గభేద ములు లేకుండ బలపర్చవలసియున్నారు. కేంద్రమున ప్రబల మైన ప్రభుత్వమున్నచో మనకు అచిరకాలములో ప్రపంచ అగ్రరాజ్యముల యందు సముచిత స్థానము లభించగలదు. ఈ పరమ రహస్యమును స్వామి రామతీర్థ ఏనాడో ఎలుగెత్తి ఇట్లు తన జోస్యమును ప్రపంచమునకు చాటియున్నాడు.

Whethe working through mny souls or alone I seriousrly promise to infuse true life and dispel darkness and weakness from India within en years and whithin the first half of the twenti-eth century India will be restored to more than its original glory. Let these words be recorded "అనేకులలోనుండి గాని, నేనొక్కడనై గాని భారత వర్షములోని అజ్ఞానబల హీనతాంధ కారములను పారద్రోలి పది సంవత్సర ములలో సత్య జీవితమును ప్రతిష్ఠించెదను. ఇరువదవ శతాబ్ద ప్రథమార్థంలోగా (1950 సం॥ లోగా) భారత దేశము పూర్వోన్నతత్వాన్ని మించి ప్రకాశించగలదు. ఈ నామాట లను మీరు మీనోటుపుస్తకములలో వ్రాసి గుర్తించుకొనుడు.

ఆనాటి స్వామి రామతీర్థయే ఈ నాటి స్వామి రామా నందతీర్థగా అవతరించెనా!

అనంతరం శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు ఉపన్యసించుచు నిజాం సంస్థానంలోనే

పూర్వం తెలంగాణకు రాజధాని నగరమై చరిత్ర ప్రసిద్ధి నొందినదని నుడివిరి. మరియు వారిట్లనిరి రుద్రమదేవియొక్క పరిపాలనా దక్షత భద్రాచల రామదాసుని భక్తిభావము తానీషానవాబుయొక్క మత సామరస్యము అజంతా గుహల లోని ఆంధ్రశిల్ప కళానైపుణ్యము మన పూర్వీకులైన ఆంధ్రుల ప్రతిభావిశేషమును చాటుచున్నవి. అట్టిమన తెలంగాణా ప్రజలు దుష్టరాక్షస బాధనుండి తప్పించుకొని నేడు శాంతిసుఖ ముల ననుభవించుట కాస్కారము కలిగినందుకు పరమానంద భరితుడ నగుచున్నాను అని వక్కాణించిరి.

శ్రీ స్వామి విద్యాప్రకాశానందజీ ప్రసంగము

అటుతరువాత అధ్యక్షులు శ్రీ స్వామి విద్యాప్రకాశా నందజీ ప్రసంగించిరి. ఆదికాలమున పరమేశ్వరుడు జగత్తును సృష్టించి సుపరిపాలనకై దానిని ధర్మము (Cosmic law) పై ఆధారపరచియున్నాడు.

ధర్మో విశ్వస్యజగతః ప్రతిష్ఠా ఇది శ్రుతివాక్యము. కాని ఈధర్మమునకు ఒక్కొక్క ప్రాంతము ఒక్కొక్క కాలమున గాని సంభవించుట కలదు. ప్రస్తుతము మన స్వతంత్ర భారత ప్రభుత్వమునకు ధర్మము త్యాగము అనునవి ఆధార భూత ములు. మన జాతీయ పతాకములోని కాషాయరంగు, సన్న్యా సాంకేతిక త్యాగమునకు చిహ్నము. తెల్లరంగు మధ్యగల ధర్మచక్రము ధర్మపరిపాలనము సూచించును.

[illegible]

అను సూక్తి కార్యాన్వితమయినది. చరిత్రను పరిశోధించినచో ప్రపంచమున ఎచటను ఏకాలమునగూడ అధర్మము స్థిరరూపమున విజయము నొందినట్లు కానిపింపదు. లోకమున అప్పుడపుడు అసురీక దైవీకశక్తులకు పరస్పరము సంఘర్షణ జరుగుచునే యుండును. కాని కాలక్రమమున దైవీశక్తులే అందు విజయమును జేబట్టుచుండును. ఏలయనగా భగవంతుడు అట్టిసత్యధర్మములు ఎవరిపక్షమున నుండునో భగవంతుడున్నూ వారిపక్షమున నుండును. భగవంతు డెవరి పక్షమున నుండునో వారికి విజయమున్ను తథ్యము.

నేడు ప్రపంచమున వ్యాపించియున్న ప్రబల అశాంతికి ద్వేషరూప మహా విష జ్వాలకు ప్రధాన హేతువు లేవియో బాగుగ విచారించి చూచిన తృష్ణ మత ద్వేషము అనునీ రెండే యని తేలుచున్నది. ఇపుడు లోకమున అచటచట జరుగుచున్న ఘోర అమానుషక్రియలన్నింటికిన్ని బీజము లివియే కాబట్టి ప్రపంచమున శాంతి స్థిరప్రతిష్ఠ నొందవలెనన్న యీపైన దెల్పిన రెంటిని సంపూర్ణముగ విడనాడవలెను.

కోరిక విషయవాంఛయే సమస్త అనర్థములకును మూల కారణము. ఎపుడు మనుజునకొక కోరిక జనించునో దానికి అడ్డు తగిలినవానిపై వెంటనే యాతనికి క్రోధముప్పతిల్లును. క్రోధ పారవశ్యమున సత్యధర్మముల గూర్చిన స్మృతి యాతనికి నశించును. దానిచే మతిచెడి భ్రష్టుడైపోవును. ఇవ్విషయమునే గీత యందు శ్రీకృష్ణభగవానులు బోధించిరి. కోరికయే బాగుగ పెరిగి తృష్ణగా పరిణమించినపుడ

ఱడు తన కున్న దానితో తృప్తినొందక పరుల క్షేత్ర విత్తాదుల నపహరింప జూచును. అత్తఱి పరస్పరవిద్వేషము, వైషమ్యము చెలరేగును. కలహములకు, యుద్ధములకు నాంది యిదియే. కావున జీవుల మనోభావము లీప్రకారముగ విషమ పరిణామము నొందకమునుపే, కయ్యమునకు వారు కాలు త్రవ్వక మునుపే ఆదిలోనే వారిని సన్మార్గమునకు మరల్చుట శ్రేయస్కరము. కావున, అందు నిమిత్తము జనుల హృదయపీఠములలో స్వార్థరాహిత్యము. సర్వమానవ సౌభ్రాతృత్వము ప్రేమమతము, కరుణామతము గాఢముగ నెలకొనునట్లు చేయు, శాంతిసందేశము లెంతయో ఆవశ్యకములై యున్నవి. పూర్వపు మహర్షు లిట్టి దివ్యసందేశములను లోకమున వెదజల్లి తద్ద్వారా కరుణామృతమును వర్షింపజేసి సర్వమానవులను - కాదుకాదు సమస్త ప్రాణికోట్లను శాంతి ప్రేమతరంగములందు డోలాయమానులుగాఁజేసి ఒకే ప్రేమ సూత్రమున వారినందరిని బంధించి వైచిరి. వైరము వైరముచే నెన్నటికిని శమింపదని వారు బోధించిరి. అట్టి ప్రేమసందేశమునే బుద్ధదేవుడు క్రీస్తు మహమ్మదు గాంధి మహాత్ముడు మొదలైన ప్రవక్తలందరును చాటుచున్నారు. ఆ దివ్యసందేశము ననుసరించుటయే మన ప్రథమ కర్తవ్యము.

ఇక ప్రపంచశాంతికి రెండవ హేతువైన 'మతద్వేషము' ను గూర్చి ఒకింత విచారింతము. "నృణామేకోగమ్య స్త్వమసిపయసామర్ణవ ఇవ" అనగా నదులన్నిటికిని సముద్రమే గమ్యస్థానమైనట్లు సర్వమతావలంబులకును గమ్యమొక పరమాత్మయే. [illegible] ర్వమత[illegible] మగు పరమాత్మను [illegible]

వివిధమార్గములేయను సత్యమెరిగిన ఏ వివేకవంతుడును మత విద్వేషమును గలిగియుండడు. సర్వ మానవులకును వారి వారి యభిరుచి ననుసరించి ఒకానొక మతము ననుసరించుటకు సంపూర్ణ స్వాతంత్ర్యము కలదు. పరమతమును దూషించు వారు స్వమతమునుగూడ సరిగా నెరుంగనివారే యగుదురు. కాబట్టి జనులు మతముపేరిట మానవత్వమును మఱువకుందురు గాక! ఋషులు బోధించిన దివ్య సత్యములగు పరమత సహనము, విశ్వమానవ సౌభ్రాతృత్వమును అలవఱచుకొందురు గాక! ఎట్టకేలకు మహాత్ములు బోధించిన ఆ అహింసా ప్రేమ సిద్ధాంతములే లోక కల్యాణమునకు హేతువులుగా పర్యవసించును. వానిద్వారా మాత్రమే స్వరాజ్య స్వారాజ్యముల రెంటికి గూడ సవ్యమైనదారి యేర్పడును.

'సమస్త జీవరాసులు సుఖముగ నుండుగాక! ఏజీవియు క్లేశమును పొందకుండు గాక! అను నీ భావములు మన శరీర మందలి రోమరోమమునను పరివ్యాప్తములై వెలయుగాక!

"li Fcan wipe from any human cheek a tear
l shall not have then lived in van while here
అనగా, దుర్భర విచారవహ్ని దోధూయమాన చిత్తుడగు నొక్క-సోదరు చెక్కిలివయి జాఱుకన్నీరు దుడువంగ జాలుదేని నాదుజన్మము సఫలముగాదె వసుధ"

అను నివ్విధమున ఒక మహనీయుని హృదయసీమనుండి వెల్లివిరిసిన ఈ ప్రేమపూరిత వాక్యములను మనము సారకము చేయుదుముగాక! సరి॰

నిశ్చయముగల్గి అందరియెడలను ప్రేమ, కరుణ దయ మున్నగు దైవీకగుణములను ప్రదర్శింప జేయుచు ఈ జీవితమునంతను ఆనందమయముగను శాంతిమయముగను ఒనర్చివేయుదుము గాక! అట్టిచో నిక శత్రువెవడు? వైరమెచట? అంతయు తానే! అంతయు భగవంతుడే!!

తుదకు శ్రీ గురుదేవులగు మహర్షి మలయాళ స్వాముల వారు తమ సందేశవాక్యమును శ్రోతలకు ఇట్లు శృతపరచిరి.

ప్రపంచంలో మానవుడు సాధించలేని కార్యమేదియు లేదు. మానవ జన్మము చాల ఉత్కృష్టమైనది. మోక్షమును అమృతత్వమును సాధించదలచిన జీవులువారు, లోకపాలకులైన దేవాది దేవతలైనను మానవజన్మమెత్తియే, మోక్షసాధనము చేసి బ్రహ్మైక్యము నొందవలసి యున్నారు. ఈ కారణము చేతనే పరమేశ్వరుడు వివిధ జీవులను సృష్టించియు, అందువలన తృప్తిజెందక ఒక్క మానవుని వీక్షించి, మిక్కిలి ఆనందమును పొందినట్లు భాగవత పురాణము నిదర్శన మిచ్చుచున్నది.

పురుషంవిధాయ బ్రహ్మావలోకధిషణం ముదమాప దేవః॥

సత్యమగు బ్రహ్మమును పూర్ణముగ సాక్షాత్కరించు కొనగల బుద్ధి మానవునియందే స్థితమైయున్నట్లు ఈవాక్యమున స్పష్టపరచుచున్నది.

'నిత్యము ఆత్మధ్యాన, [illegible], ఉపాసన, నిష్కామ [illegible] సాధనలచే బుద్ధిని సంస్కరించ[illegible] అందు మాలిన్యముచేరి, మానవుని దివత్వ[illegible]

వానిని పశుత్వమునకును, జడత్వమునకును, తుదకు రాక్షసత్వ మునకును ఈడ్చును. దీపపు చిమ్నీకి, దినమంతయు పొగ, మాలిన్యము చుట్టుకొనుచుండును. ఆ మాలిన్యమును తుడిచి శుద్ధిపరచుటకు దినమంతను చిమ్నీని తోముచుండ నక్కర లేదు గదా! పది నిమిషములుమాత్రము దానిని శుద్ధిపరచినచో ఎన్నాళ్ళనుండి పేరుకొనియున్న మాలిన్యమునుకూడ తొలిగి పోవును.

అట్లనే వ్యవహార ప్రపంచవాసనలచే మాలిన్యము చెందిన మానవుని బుద్ధిని సంస్కరించుకొనుటకు ప్రతినిత్యము ఉదయాస్తమయములయందు, కనీసము పదినిమిషముల కాలము ఆత్మచింతన, ధ్యానాదులను శ్రద్ధతోను ఏకాగ్ర చిత్తముతోను జరిపిన చాలు. ఇందువలన మహత్తర కార్యసిద్ధిని బడయ వచ్చును. అట్లుగాక, ఇది కలియుగము–కలియుగమున, ధ్యాన, తపస్సులు మానవునకు సాధ్యపడవు' అందులో సన్యాసము బహు దుర్ఘటము" అని అనేకులు పలుకుచు ప్రయత్న రహితులైనందుననే మన దేశము పరాధీనమై పోవుటకు కారణమైనది. యదార్థమును విచారించినచో సన్యాసమును స్వీకరించి ప్రపంచ పర్యటనముచేసి జ్ఞానజ్యోతిని వెలిగించి సర్వత్రగల అజ్ఞానతిమిరమును పటాపంచలముచేసి జగద్విఖ్యాతి నొందిన స్వామివివేకానంద ఈ కలియుగములోని వారు కాదా! అహింసా సత్య సాధనములను ప్రయోగించి ప్రజాశక్తి నుద్దీపనముచేసి, ఆశక్తి ప్రభావముచేతనే ప్రబలులైన బ్రిటీషు సామ్రాజ్యమును భారత దేశమునుండి రక్తపాతములేకుండ తరిమివేసిన తపోవిభాగరిము

భగవత్స్వరూపమైన కాలమును వ్యర్థముగా దూషించక భారతీయులే ప్రయత్నశీలురైన పక్షమున మన వేదకాలమునాటి ఔన్నత్యం, ప్రపంచాధిపత్యం బడయగలరనుటకు సందియంలేదు.

మరియు దైవసేవతోపాటు దేశసేవయు, అత్యంతావశ్యకమై యున్నది. ఈ రెంటిలో దేనిని విస్మరించినను కార్యసిద్ధి కాజాలదు. బుద్ధికి ప్రకాశమునిచ్చునది ఆత్మ, ఆత్మబుద్ధి ద్వారమున తన ప్రభావమును ప్రకటించుకొనుచుండును. భగవానుడు జీవులకు ఒక్క నేత్రమును మాత్రమే ప్రసాదించక రెండునేత్రముల నిచ్చుటకు కారణమేమి! ఒకనేత్రముతో తనలోనిఆత్మను వీక్షించుచు రెండవ నేత్రముతో ప్రపంచ వ్యవహారమును కనిపెట్టి యుండుటకే రెండునేత్రముల యావశ్యకత యని గోచరమగును. జ్ఞానేంద్రియముల పరస్పర తోడ్పాటువలననే సర్వకార్యములు సఫల మగుచున్నవి. మహాభారత యుద్ధమునందు పాండవులు విజయమునొందుట, జ్ఞానస్వరూపుడైన శ్రీకృష్ణపరమాత్మయు, కర్మవీరుడైన-అర్జునుడును, తమతమ ధర్మములను నెరవేర్చి యుండుటచేతనే. యని గీతయొక్క చరమవాక్యము ఘోషించుచుండుట లేదా!

యత్రయోగేశ్వరః కృష్ణోయత్రపార్థో ధనుర్ధరః
తత్రశ్రీ ర్విజయోభూతిర్ధ్రువా నీతిర్మతిర్మమ॥

కాన మానవులు దేశమునకును, దైవమునకును సమానముగ సేవచేసి కృతకృత్యులు కావలసి యున్నారు.

పిమ్మట, నిత్యప్రార్థన, నమస్సివాయ గేయము, స్వస్తివాక్యము, మంగళాచరణములతో సభాకార్యక్రమము సమాప్తి జెందెను. ఓం తత్

(8)

శ్రీస్వామి విద్యాప్రకాశానంద బి. ఏ.

చాతుర్మాస్య మహాయోగాశ్రమమున 26-9-1948 తేదిన జరిగిన.

నిజాంలోని భారతి విజయోత్సవ సభకు అధ్యక్షులగు శ్రీవారిని సభ్యులకు పరిచయము చేయుచు శ్రీ అన్నదరపు సుబ్బారావుగుప్తగారు గావించిన ప్రసంగము.

1. ఈస్వామిజననం—ఆనందనామ సం॥లో జరిగెను.

2. 10 వ యేట: — ఉపనయనము. రు 5-0-0 ఖర్చుతో జరుపబడెను. భిక్షాటనము స్వయముగా విజయవాడ పురవీధులలో బ్రహ్మచర్య మహాత్మ్యమును గూర్చి వేదమంత్రముల నుచ్చరించుచు, జోలెకట్టుకొని, భిక్షాద్రవ్యమును సేకరించి, అందులో అర్ధభాగమును ఆచార్యునికి, అర్ధభాగము బీద జనులకును సమర్పించుచు వచ్చిరి.

3 వేటపాలెం సారస్వతనికేతనమునందు బ్రహ్మచర్య ధర్మములనుగూర్చి ఈ బ్రహ్మచారి కౌపీన, కృష్ణాజిన, దండ అక్షయ పాత్రాది, మునికుమార చిహ్నములతో సభావేదికపై నిలచి, వేదమంత్రములలో, సంస్కృతాంధ్ర ఆంగ్లభాషలలో అనర్గళముగ నుపన్యసించిరి. సభాధ్యక్షులు అవధాని శిరోమణి శ్రీమాన్ కాశీ కృష్ణమాచార్యులవారు ప్రసంగించుచు, ఈబాల బ్రహ్మచారి భావికాలమున గొప్ప యతీశ్వరుడు కాగలడని ఆశీర్వదించిరి.

4. విజయవాడలోని అన్ని హైస్కూళ్ళ విద్యార్థుల పోటీపరీక్షలో ఆరోగ్యమే మహాభాగ్యము (Health is wealth) అను విషయమైన ఆంగ్లభాషా వ్యాసరచనకు ప్రథమ బహుమతి నొందిరి.

5. హైస్కూలు తరగతులలోను, కాలేజి పరీక్షలలోను ఉత్తమ తరగతిలో కృతార్థులైనందుకు అనేక బహుమతులను బడసియుండిరి.

6. ఆంధ్ర విశ్వవిద్యాలయమున, గణిత శాస్త్రమునందు బి. ఏ. డిగ్రీపట్టము నొందిరి.

7. రాజమహేంద్రవరమున స్థాపింపబడిన హిందూ సమాజమువారి ఆంధ్రరాష్ట్ర భగవద్గీతా పోటీ పరీక్షలో ఉత్తముడుగ నెగ్గినందుకు రు 35–0–0 బహుమతి నొందిరి,

8. కాశీ వారణాసి పట్టణమున హిందీ విశ్వవిద్యాలయమున హిందీభాషాధ్యయనము జరిపి, హిందీసాహితీ పట్టము నొందిరి.

9. ఏలూరులో జరిగిన హిందీ వాగ్ధాటి పోటీపరీక్షలోను హిందీవ్యాస రచన పోటీపరీక్షలోను విజయమునొంది బహుమతులనొందిరి.

10. గాంధిమహాత్మునకు ప్రియతమమైన తకిలీ రాట్నసూత్ర యజ్ఞములలో పాల్గొని, పోటీపరీక్షలో ప్రథమమున గెలుపొంది వెండితో చేయబడిన రాట్నమును బహుమతిగా గ్రహించిరి, 1921 సం॥ మొదలు నేటివరకు ఖద్దరు వస్త్ర దీక్షను అవలంబించియున్నారు.

11. గిరిసంప్రదాయ సన్యాసులకు నిర్బంధముగా అవసరమగు గీతాపాండిత్యమును భావికాలమున యావద్భారత రాష్ట్రభాష కాదగిన హిందీ సాహిత్య జ్ఞానము యేవ్వురు[illegible]

యందు మిళితమై భావికాలమున గీతాప్రచారమున కుపకరించునో ఆయధికారియొక్క కరకమలములకు తాను అలంకరించుట కోయన ఒక హిందీభాష్య గీతాగ్రంథము వారణాసి లోని జాహ్నవీనదీ తరంగ డోలికల నూగులాడుచు వచ్చి, అప్పుడు నదీగర్భములోని నావయందున్న ఈ బ్రహ్మచారికి వశమయ్యెను.

12. ఈ బ్రహ్మచారి శ్రీవ్యాసాశ్రమమున ప్రవేశించుటకు మూడుసంవత్సరముల పూర్వమే అనగా 1938 సం॥ న ముద్రింపబడిన వీరి వంశచక్రమునందు,

ఏకేనాపిసుపుత్రేణ విద్యాయుక్తేన సాధునా ।
ఆహ్లాదితం కులం సర్వం యథాచంద్రేణ శర్వరీ।

అనువాక్యము ఈ బ్రహ్మచారియొక్క భవిష్యత్తును గూర్చి అచ్చులో ముందుగానే లిఖింపబడి యుండెను.

13 గాంధీ-ఇర్విన్ ఒడంబడికననుసరించి ఇండియాలో విదేశవస్త్ర బహిష్కరణోద్యమము చట్టసమ్మత మైనందున 1930వ సంవత్సరమున శ్రీవారు కాంగ్రెసు ఆదేశానుసారము తమ 16వ యేట విదేశవస్త్ర గిడ్డంగులయొద్ద ప్రశాంతముగ, పికెటింగు జరిపి, కాంగ్రెసు ఉద్యమమునకు చేయూత నిచ్చి యుండిరి.

14. 1934 వ సంవత్సరమున ప్రచురింపబడిన శ్రీవారి వంశ చరిత్రయనెడు గ్రంథము 13 వ పుటయందిట్లు వీరినిగూర్చి లిఖింపబడియుండుట గమనింపదగి యున్నది.

'ఆనందమోహన్ తన 13 వ సంవత్సరమున స్కూల్ ఫైనల్ పరీక్షకు వెళ్ళవలసి యుండెను. ఎడ్యుకేషనల్ నిబంధనలనుబట్టి 15 సంవత్సరముల వయస్సు దాటనివారు పరీక్షకు వెళ్ళుటకు వీలుపడదని యుండుటచే గవర్నమెంటువారి ద్విగుణమినహాయింపు (Double exemption) ఉత్తరువును వీరు పొంది ఆపరీక్షయందు త్తీర్ణులైరి.

15. శ్రీవారు పొందిన అసంఖ్యాక బహుమతి వస్తువులలో మానవ ప్రజ్ఞాధురంధరత్వమును, కళాకౌశలమును ప్రదర్శించి అత్యాశ్చర్యమును పురికొల్పునది ముప్పావిక అంగుళము పొడవు, అరంగుళము వెడల్పు, పావిక అంగుళము దళసరి ఈ కొలతల పరిమాణము గలిగి విస్పష్ట నాగరిపిలిలో ఏడువందల శ్లోకములు ఇమిడియున్న ఒక భగద్గీతా గ్రంథము మిగుల గణనీయమగుచున్నది.

16. శ్రీవ్యాసాశ్రమమున 1936 సం॥ ప్రవేశించి శ్రీ సద్గురు మలయాళమునీంద్రుని పాదకమలముల సన్నిధిని ద్వాదశ వర్షములు, నైష్ఠిక బ్రహ్మచర్యము, అచంచల శ్రద్ధాభక్తి తీవ్రవైరాగ్యము, దృఢతపస్సు, సాత్వికాహార నియమము నిర్వికల్ప యోగసమాధి, జీవన్ముక్తి ఇత్యాది సాధనలయందు సుశిక్షనొందియుండిరి.

17. శ్రీమహర్షి మలయాళస్వాములవారు నైష్ఠిక బ్రహ్మచారియగు ఈ తపోనిష్ఠాగరిష్ఠుని నిష్కళంక సేవకు సంతుష్టాంతరంగులై శిష్యునియెడల పరమప్రేమతో వారికి పంచాహ్నిక విధానమున శాస్త్రవిధి నడుపబడినది. తాపసమును

దండ, కమండలాది చిహ్నములతో పరమహంస విద్వత్సన్యాసము నొసంగి తమ మనోభీష్ట సిద్ధికై ప్రియశిష్యునకు, "స్వామి విద్యాప్రకాశానందగిరి" అని నామకరణముచేసి, వీరికి ఆశ్రమ ప్రతిష్ఠాపన, దేవాలయాది ప్రతిష్ఠ యోగ్యులకు సన్యాసాశ్రమ ప్రదానం, శిష్యులకు మంత్రదీక్ష నొసంగుట మున్నగు సర్వాధికారముల నొసంగిరి.

18. పంచపాండవులలో మధ్యముండగు అర్జునునకు జగద్రక్షకుండగు శ్రీ కృష్ణ పరమాత్మ స్వయముగ ఆత్మజ్ఞానోపదేశము చేసియున్న చందమున శ్రీ గుప్తగారి పంచ పుత్రులలో మధ్యముడగు యీ ఆనంద మోహనునకు, జగద్గురువులును, కృపాసముద్రులునగు శ్రీ మహర్షి మలయాళస్వాములవారు బ్రహ్మ జ్ఞానోపదేశము చేసియుండిరి.

19. శ్రీ గురుదేవుని యాజ్ఞానువర్తియై యోగవాసిష్ట మను బృహద్గ్రంధముయొక్క ఉత్తరార్థమును ఆంధ్రభాషలోనికి ఈ శిష్యుడు అనువాదము జేయుటగాక, ఆత్మ పురాణమను దివ్యగ్రంథమును శోధించి సంస్కరించి కూడ యుండిరి.

20. ప్రపంచమున, అపూర్వము అత్యద్భుతమునగు సంఘటనము-జననీజనకులు, తమ సన్నిధిలో కుమారునకు ప్రేమపూర్వకముగ సన్యాస మిప్పించుటయేగాక, తాము జీవించియుండగనే, కుమారునిచే, తమ సమక్షమున తమ శ్రాద్ధమును జరిపించుకొని యుండుట అపూర్వ విషయమే

21. గురుదేవునియొక్కయు, మాతృదేవియొక్కయు, అశీస్సు ఫలించినదో యన్నట్లు సన్యాసానంతరము, ప్రప్రథమమున ప్రొద్దుటూరు పురమున స్వామి విద్యాప్రకాశానందకు ఆనందోత్సాహముతో పురజనులు అఖండ స్వాగతము అపూర్వ సత్కారము నొసంగి పూజించిరి.

22. విజయుడుత పస్సుచేసిన, విజయవాడ తపోభూమియందు దుర్గా మల్లికార్జున క్షేత్రమున, కృష్ణానది పావననదీ తీరస్థ కృష్ణద్వీపమునందు ఆధునిక కృష్ణ ద్వైపాయను డనందగిన శ్రీ మహర్షి మలయాళస్వామి సద్గురు సమక్షమునముముక్షు జనవాళికి ఆత్మజ్ఞానామృతమును చవిచూపి ఈ శిష్యుడు తన సద్గురువులవారి ప్రశంసకు పాత్రులైరి.

23. లోక పీడాకరమైన నిజాంరజాకార్ల రాక్షస చర్య అంతమొంది భారత సేనకు త్రుటికాలములో అఖండ విజయము సంప్రాప్తించినట్లు ఆకాశవాణిపలికిన 17-9-48 తేది, శనివారంనాటి అర్ధరాత్రము ఆవిజయ శుభసందేశమును గైకొని వచ్చెనో యనునట్లు తలవని తలంపుగా శ్రీ విద్యాప్రకాశానందజీ శ్రీ వ్యాసాశ్రమము నుండి విజయవాడకు శ్రీ సద్గురువులవారి చాతుర్మాస్య మహాయాగముయొక్క ఉత్తరార్ధమునందు విజయము చేయుటయు, స్వతంత్ర భారత దేశ ప్రథమ చక్రవర్తియగు శ్రీచక్రవర్తి రాజగోపాలాచారి గారి విజ్ఞాపనానుసారము [illegible]

విజయమునకై దేశజనులు తమ యానందోత్సాహమును వెల్ల డించుచు, శాశ్వత శాంతి భద్రతలను ప్రసాదించిన కరుణా మూర్తియగు సర్వేశ్వరునియెడ కృతజ్ఞత తెలుపుటకై సమావేశ పరుపబడిన యీ సభకు అధ్యక్షులుగా నిర్ణయింప బడుటయు కేవలము దైవికమేయని నాదృఢవిశ్వాసము.

ఇట్టి ఉత్తమ లక్షణంబులకును ఆదర్శ గుణరాశికిని ఆలంబులగు శ్రీస్వామి విద్యాప్రకాశానందజీ ఈ సభకు అధ్వర్యమును వహించుట కెంతయో అర్హులని విన్నవించుచున్నాను.

ఓమ్

శ్రీ చాతుర్మాస్య మహావ్రత సమాప్తము

(యథార్థభారతి 22 సంపుటం, 10వ సంచిక)

సర్వేశ్వరుని కృపచేతను, మహర్షుల కరుణచేతను ఈ మహావ్రతము నిర్విఘ్నముగ పూర్తియైనది. కార్తీకశుద్ధ ద్వాదశి దినమునకు సరియగు 1948 సం॥ నవంబరు 13వ తేది శనివారము పూర్ణాహుతి,అవభృథస్నానము మహావైభవముతో జరిగెను. శ్రీ కృష్ణానదిలో వేలకొలది జనులమధ్య స్నానకాలమున శ్రీ సద్గురుమలయాళస్వాములవారు యీలాగున సంకల్పము చెప్పిరి. అదేమన, ఈ నాలుగుమాసములు వ్రతము సలిపిన, గీతోపనిషత్తులు పారాయణజేసిన, నిరంతరము భజన కీర్తనాదులుజరిపిన, అన్నదాన, వస్త్రదాన, పాత్రదాన, గీతాది పుస్తక దానాదులన్నిటియొక్క ఫలమును నాలుగు భాగములుగాజేసి, మొదటిదానివలన కరుణామూర్తియగు సర్వేశ్వరుడు సంతోషించుగాక యనియు, మూడవదానివలన యీ మహావ్రతములో పాల్గొనిన వారందఱియొక్క ఆత్మశుద్ధియు, ప్రపంచములోగల సర్వ చరాచర ప్రాణికోట్లకు శాంతియు, గలుగుగాకయనియు, నాల్గవదానివలన సర్వేశ్వరుని (మోక్షమును) పొందుటకున్ను, ఈశ్వరదత్తమగు వేదవేదాంత శాస్త్రములు జరుపుటకున్ను, ఎవరెవరికి, ఏయే, ఆటంకములు గలిగియుండునో, అవి ధ్వంసమైపోవుగాకయనియు, ఉచ్చస్వరముతో, ప్రణవధ్యానముతో, బ్రహ్మభావముతో, అందఱిచేతనున్ను ఉచ్చరింపజేసినవారై స్నానముజేసిరి.

దీక్షపూర్తియైన రెండవరోజు వైశ్య ప్రముఖులగు శ్రీయుత ఆలపాటి కుటుంబరావుగారు తన స్వగృహమునకు శ్రీసద్గురు స్వాములవారిని, సాధువులందఱిని ఆహ్వానించి, అందఱికిని వస్త్ర, ఫల, పుష్పాదులిచ్చి సత్కరించిరి. 150 రూ శ్రీవారికి సమర్పించిరి. తదుపరి విజయవాడ వర్తక సంఘము వారు శ్రీవారిని, సాధుసంఘమును, శ్రోత్రగుళ్ళ కాహ్వానించి డాక్టర్ చెలపతిరావు (చైర్మన్) గారి యధ్యక్షతన సభ విజయప్రదముగ ననేక వేల జనులతో జరిపించిరి. సభాస్థలమున దూరశ్రవణ యంత్రము కూడ నమర్చబడి యుండెను. భారతీయ వైశ్య పత్రికా సంపాదకులగు, అన్నవరపు సుబ్బారావుగుప్తగారు మొదలగువారు స్వాగత పత్రములు సమర్పించిరి. ఈ తరుణమున శ్రీ సద్గురుస్వాములవారందఱి నుద్దేశించి కొన్ని నిమిషములిట్లుపన్యసించిరి. మానవజన్మము, దేశస్వాతంత్ర్యము (స్వారాజ్యము) సంపాదించుటలో పూర్తిగాజాలదనియు, ఇహసంబంధ విద్యలతో కృతార్థులైతిమని తలంచకయు, పరవిద్యయగు బ్రహ్మవిద్యనుకూడ యభ్యసించినపుడే విద్యాపూర్తియగుననియు, అలాగున యిహధనముతో తృప్తినొందక గీత 16వ అధ్యాయములో చెప్పినట్లు దైవధనమును కూడ సంపాదించినపుడే పూర్ణత్వము పొందగలరనియు నుద్బోధించిరి. "దైవీసంపద్విమోక్షాయ" దైవధనము మాత్రమే నిరతిశయానంద సుఖమును గలుగజేయుననియు, అమృత బిందూపనిషత్తునందు చెప్పినట్లు "ద్వే విద్యే వేదితవ్యే తు శబ్దబ్రహ్మ పరంచ యత్, శబ్దబ్రహ్మణి నిష్ణాతః పరం బ్రహ్మాధిగచ్ఛతి" అ॥ మానవుడు యిహపరములకు సంబంధించిన విద్యల రెంటిని అభ్యసించవలెననియు, అందులో మొదట

యిహామునకు సంబంధించిన శాస్త్రమభ్యసించి, పిమ్మట పరము నకు సంబంధించిన బ్రహ్మవిద్యనుకూడ నభ్యసించవలె ననియు వచించిరి. అపుడే పాదద్వయముగలవాడు సుఖముగ విహారింప గలుగునట్లు మానవుడు సుఖముగ జీవింపగలుగును. ఆలాగున చక్రద్వయముగల శకటము, అపాయములేక గమ్యస్థానమును జేరునట్లు, మానవుడు తనకు గమ్యమగుముక్తి పదమును చేర గలుగును. దీనికి సంస్కృతవిద్య అందఱికిని యత్యావసరమనియు, మన ఋషులు సంపాదించిన దివ్యధనమంతయు నుపనిషత్తుల లోనే గలదనియు, దానివలననే మనకు ఆత్మశాంతి సిద్ధించు ననియు, వచించిరి. మఱియు నీలాగున తెలిపిరి–ఒకరిక్రింద మఱి యొకరుండవలయునను తలంపు యెవరికెంతవరకు గలిగి యుండునో, అతడంతవరకు మఱియొకరిక్రింద నుండవలసియుండు ననియు, ఇది ప్రకృతియొక్క నియతి యనియు నుద్బోధించిరి.

సర్వేశ్వరుడొసంగిన, సూర్య, చంద్ర, వృష్టి, వాయ్వా దులు, సర్వమానవుల యిహసుఖమునకై యెట్లుయేర్పడి యున్నవో, అట్లే పరసౌఖ్యమునకై యేర్పడిన వేదవేదాంత శాస్త్రములన్నిటిలోను, మనుష్యమాత్రులందరికిని హక్కుగల దనియు నుద్ఘోషించి చెప్పిరి. అయితే యెవరెవరు దేనికర్హులో అది వారియొక్క ఆచరణను బట్టియేగలదుగాని, జాతినిబట్టి గాదనియు తెలిపిరి. మఱియు ఆధ్యాత్మిక శాస్త్రమందు పురు షుల కెంత యధికారముగలదో, అంతయుష్ణత [illegible]

గలదనియు, మైత్రేయి, సులభ, గార్గి, విశ్వవర, కాత్యాయిని, మదాలస, చూడాల, మొదలగు నారీమణులే యిందులకు దృష్టాంతమనియు పలికిరి. తూనుగుంట్ల రామస్వామిగుప్తగారు కార్యదర్శిగానుండి అన్ని కార్యములు నిర్వహించిరి. వర్తక సంఘమువారు 558 రూ. నిధియొకటి శ్రీవ్యాసాశ్రమాభివృద్ధి కొఱకు శ్రీ సద్గురుస్వాములవారికి సమర్పించిరి. అధ్యక్షులు మొదలగు కొందఱు ధర్మోపన్యాసములొనర్చిరి. సభ విజయ ప్రదముగ సమాప్తిజేయడమైనది. 18-11-48 గురువారము శ్రీవారును, భక్తులును సౌఖ్యముగ శ్రీ వ్యాసాశ్రమము నకు చేరిరి.

లోకాస్సమస్తాస్సుఖినో భవంతు.

ఓం తత్ సత్.



ఓం

శ్రీ మహర్షి మలయాళస్వాములవారి పాదపద్మములకు

చాతుర్మాస్య మహాయాగ పరిసమాప్తిసందర్భమున జరిగిన

మహిళాభక్త సమావేశమునందు శ్రీసద్గురు పాదరేణువు

శ్రీమతి తూనుగుంట్ల సుశీలాదేవి

స మ ర్పిం చు కొ న్న

భక్త్యంజలి

గీతాధ్యయన తత్పరా !

అలనాడు యమునాతీరమందు శరత్కాలమున జగత్కారణుండగు శ్రీకృష్ణపరమాత్మ గోపగోపికాజనంబును తన మురళీగాన సమ్మోహనాస్త్రముచే విషయ ప్రపంచమును మరిపించి బ్రహ్మానంద పరవశుల జేసినైచిన చందమున, ఈనాడు మాకృష్ణాతీరమున, జగద్గురువగు నీవు నీగీతాగాన మాధుర్యమును ఆంధ్రదేశ నరనారీమణుల శ్రోత్రపుటముల నింపి వారిచిత్తములను భవదీయా యత్తము చేసి అపార సచ్చిత్సుఖ సాగరమున లీనమొనర్చితివిగదా !

పక్షపాత రహితా !

సాధనకాలమందు నీవు మాతృదేశ భూప్రదక్షిణము చేయుటలో నీపావన పాదస్పర్శచే సేతు శీతనగ మధ్యస్థంబై యుండు సమస్త పార్థివ రాసిని పునీతముచేయ నెంచియు, ఏలకో బదరికాశ్రమము నుండి గోదావరి తీరము వరకు వచ్చిన నీ పవిత్ర పాదములు మాకృష్ణానదీతీరస్థ విజయవాడను వదలి

చేసి ప్రోవ తప్పించి, భద్రాచలంమీదుగా, నిజాం పైనూరు ప్రాంత పర్యటనము గావించి, అరుణాచలం, చిదంబరంమీదుగ కన్యాకుమారి చేరినట్లు కన్పించినందున స్థూల దృష్టిగలవారికిది విపరీతముగ తోచవచ్చునని కాబోలు, తన్నిరాసార్థము నీవు ఈ నాలుగు మాసము లిట్లు చాతుర్మాస్య మహాయోగ సేవ మున మావిజయవాడ క్షేత్రమున ప్రత్యేకముగ తపమొనరించు టకు కారణమై యుండునా !

మహిళోద్ధారకా !

స్త్రీ లోకమునకు నీవు చేసిన అపార, అపూర్వ, అమూల్యసేవ ప్రత్యేకముగ ప్రస్తుతింప బడవలసియున్నది. స్త్రీలకు బ్రహ్మవిద్యాధికారము లేదనియు సన్యాసార్హత అసలే కూడదనియు వాదించు ప్రతిపక్షుల జల్ప వితండ వాద ములను సహేతుకముగ ఖండించి, పూర్వకాలమున గార్గి, మైత్రేయి, సులభ, వాతమపి మున్నగు సన్యాసినులదృష్టాంతము లను జూపుటయే గాక, బృహదారణ్యకోపనిషత్తు, యోగ వాసిష్ఠము పాణిని సూత్రములు మున్నగు పరోక్షసాక్ష్యమును సేకరించియు, స్త్రీశూద్రులకు కూడ సన్యాసాధికారము కలదని శ్రీ శంకర భగవత్పాదాచార్యులు అంగీకరించినట్లు శ్రీ విద్యా రణ్య గురువరేణ్యుడు, అనుభూతి ప్రకాశికయందు స్పష్టపరిచి చిన ప్రత్యక్ష సాక్ష్యమును కూడ నీవు వెలపెట్టి యుండుటచే ప్రతిపక్షుల వాదబలము సన్నగిలి మహిళలకు శూద్రులకు మహోపకారకముగ పరిణమించి యున్నదంటే ముదావహము.

ప్రేమస్వరూపా !

భగవద్గీత విభూతియోగమున శ్రీ కృష్ణ భగవానుడు ఉపాసనా యోగ్యులగు భగవత్కళ్యాణ గుణములను ఉపదేశించి యుండుటలో పురుషుల యందును, అచేతన వస్తువుల యందును ఒక్కొక్క గుణమును మాత్రమే పేర్కొనియు స్త్రీలవంతు వచ్చినప్పుడు సప్తవిధ పుణ్యగుణములతో భగవానుడు స్త్రీలయందు విరాజిలుచున్నాడని,

కీర్తిశ్శ్రీర్వాక్చ నారాణీనాం, స్మృతిర్మేధాధృతిః క్షమా !

ఈ శ్లోకమునకు నీవుచేసిన వ్యాఖ్య అబలులని ఇదివరలో వ్రాసి వేయబడిన మా స్త్రీ జాతిని ప్రబలులని లోకమున కిట్లు చాటుట మానారీ మండలి యెడ నీకుగల ప్రత్యేక ప్రేమకు నిదర్శనమేగదా !

తారక మంత్రోపదేష్టా !

"స్వయంతీర్ణః పరాంస్తారయతి" అనగా తాను తరించి ఇతరులను కూడ తరింపజేయుటయే కర్తవ్యమని నీవు నీశిష్య కోటియొక్క కర్ణరంధ్రములయందు పదేపదే ప్రతిధ్వనింప జేయుచున్న ఈ తారక మంత్రమును జీవితరంగమున అనుష్ఠింప చేయుటకో యన తాను తరించుటకు సాధనముగ "బాలయోగిని" యను గ్రంథరాజమును ఇతరులను తరింప చేయుటకు సాధనముగ "లోకోద్ధారకము" [illegible] గ్రంథమును రచించి జిజ్ఞాసులోకమునకు సంసార తర[illegible]

మును చూపియున్నావు. నీవు రచించిన అసంఖ్యాక గ్రంథ
ములలో,

(1) యోగవాసిష్ఠము

(2) అనుభూతి ప్రకాశిక

(3) ఆత్మ పురాణము

ఈ యనువాదగ్రంథములు అపూర్వములే యైనను
ముక్తికాములగు అనుష్ఠానపరులకు మాత్రము పైనదెల్పిన బాల
యోగిని లోకోద్ధారకము అనుగ్రంథద్వయములో బోధిం
పబడిన సాధనమార్గములే చాలునని నామతము, ఆంధ్రవిశ్వ
విద్యాలయమువారు ఈ రెండు గ్రంథములను తమ యధీన
ములో యున్నకళాశాలలోపార్య గ్రంథములుగ (Text Box)
నియమించుట యవసరమని నావిన్నపము,

పరమ ప్రశాంతిదాయకా !

చిత్తము శుద్ధసత్వ ప్రధానమై నిర్వికల్ప సమాధిని
జెంది ఆనంద ఘనము ననుభవించు చున్నను వ్యుత్థాన దశ
యందు, దృశ్యము తిరిగి బాధించుచుండ భారతీ దేవికి ప్రణ
వోపాసనయు మహావాక్యార్థమును బోధించి సంశయనివృత్తి
కొఱకు దృగ్దృశ్య విచారము దెలుపుచు దృశ్యమగు ఈ ప్రపం
చము ద్రష్టయగు ఆత్మకంటె భిన్నము కాదని రుజువు చేసియు
గ్రాహ్య గ్రాహకా భేదస్థాపనద్వారా ఏకత్వమును స్థిరపర
చియు, ద్వైత భయము నివారించి లోకములో ఒక నారీమణికి
పరమప్రశాంతి ప్రసాదించి,

'పరమే బ్రహ్మణి స్వస్మిన్ ప్రవిలాప్యాఖిలం జగత్ ।
గాయన్న ద్వైతమానందమాస్తే, వేదాంతడిండిమః॥

ఈ ప్రకారము సామగానము చేయుచు జీవన్ముక్తి సుఖము ననుభవింపజేసిన, ఓయీ కరుణామూర్తీ! స్త్రీలోకము నుద్ధరించుటకై మూర్తీభవించిన ఓయీ కృపాసముద్రమా! నాలుగుమాసములు, అహోరాత్రములు, విధి విరామము లేక దిక్కులు పిక్కటిల్లునట్లు మాచే ప్రణవ ఝుంకారము చేయించి మా పాపములను హరించి, ఇప్పుడు మమ్ము విడచి స్వస్థానమునకు విజయము చేయుచున్న ఓ పావనమూర్తీ, ఓపుణ్యరాసీ, ఒ చైతన్యప్రపూర్ణా, ఓ అసంగానాంద తారక బ్రహ్మమా, ఓబదరికాశ్రమగిరి సాంప్రదాయ యతీశ్వరా, ఓగురుదేవ శేణ్యా,

ఇవిగో నా కృతజ్ఞతాపూర్వక శతసహస్ర నమోవాకములు. ప్రేమతో నందికొనుము. విజయీభవ. సుసుఖీభవ, సుప్రసన్నోభవ.

ఓం శాంతిశ్శాంతి శ్శాంతిః
ఓం తత్సత్

విజయవాడ కృష్ణలంక
శాంతుర్మాస్యమహాయాగాశ్రమం
5—11—1948

ఇట్లు విన్నవించు
మీ చరణరేణువు
తూనుగుంట్ల సుశీలాదేవి

ఓం

శ్రీ మహర్షి మలయాళ స్వాములవారి దివ్యచరణ సరోజములకు
చాతుర్మాస్య మహాయాగానంతరం

విజయవాడ వర్తకసంఘ మహాజనులు సమర్పించిన

సన్మానపత్రము

1. పరమపూజ్యా!

మీ సనాతన వేదాంత జ్ఞాన మహాసభా సాధారణ సమావేశములకైతేనేమి అసాధారణ సమావేశములకైతేనేమి, తాము ఆంధ్రదేశపర్యటనము నొందుండిన కాలములో విజయవాడ పురముమీదుగా ఇతరపట్టణములకు అనేకసార్లు మీరు రాకపోకలు జరిపియుండిన సందర్భమున మిమ్ములను మేము మా పురమునకాహ్వానించి మీ బోధామృతమును చవిచూడవలెనని ప్రయత్నించియు, విఫలమనోరథులమై యుండ, ఈ చాతుర్మాస్య మహాయాగార్థము దైవికముగ మీ రిచ్చటకు దయచేసి యుండుటయు, యాగానంతరము, మిమ్ములను పూజించి సత్కరించుభాగ్యము, యాదృచ్ఛికముగ మాకిట్లు లభించుటయు మాపూర్వార్జిత సుకృత విశేషముగాక అన్యమేమైయుండ నోవు!

2. సంఘసంస్కరణ ప్రియా!

మీ గ్రంథ రచనలు మీ పత్రికా వ్యాసములు, మీ జ్ఞాన విజ్ఞాన ప్రబోధములు, హిందూమత, సాంఘిక, ఆచార వ్యవస్థల యందును, ఆధ్యాత్మిక రంగమునందును అనేక విప్లవాత్మక

పరిణామములకు కారణములై ఆంధ్రులు అభ్యున్నత పథమున శీఘ్రముగ పురోగమించుటకు దోహదమొనర్చి యున్నవనుట అతిశయోక్తి కాజాలదు.

3. తమోభాస్కరా !

గురుప్రలమని పేరుపెట్టుకొని వికల్పమైన గంజాయిని కల్పమని చెప్పువారును, చిత్తవిభ్రమ కారకమగు అభిని మనోనిగ్రహమని వాదించువారును నిస్సారమైన సారాయిని అమృతమని నమ్మించువారును, ఇంద్రియము లెట్లు సంచరించిననేమి ఆత్మకేమియు నంటజాలదని బోధించి నిషిద్ధ కార్యము లకు పాల్పడినవారును అగు శుష్కవేదాంతుల గర్వమడంచి, వారి మోసములనుండి అమాయక ప్రజలను రక్షించి సత్యమార్గమున ప్రవేశపెట్టిన 'శుష్కవేదాంతతమో భాస్కరము' అను మీ ప్రథమగ్రంథ మొనర్చిన సేవ అమూల్యము, అపూర్వము అని చెప్పక తప్పదు.

4. సత్యవాదీ !

జన్మము చేతనే బ్రాహ్మణుడగుననియు, స్త్రీలు మోక్షము నొందుటకు పురుషజన్మమెత్తవలసి యుండుననియు, బ్రాహ్మణకులములో జన్మించినగాని మోక్షప్రాప్తి లేదనియు వేదాధికారము బ్రాహ్మణులకేగాని ఇతరులకు లేదనియు ప్రతిపక్షులు చేసిన జల్పవాదమును మీరు శ్రుతియుక్త్యనుభవ ప్రమాణములచే ఖండించి-రోగులైనవారు స్త్రీలుగాని పురుషులుగాని బ్రాహ్మణులుగాని బ్రాహ్మణేతరులుగాని సరియైన ఔషధ

సేవచే ఈ జన్మములోనే ఎట్లారోగ్యము నొందుచున్నారో అట్లనే.

బ్రహ్మవేదన మాత్రేణ, బ్రహ్మైవ భవతి స్వయమ్॥

అనగ సరియైన కృషి చేసి బ్రహ్మజ్ఞానమును సంపాదించిన వారైనను, స్త్రీలుగాని, పురుషులుగాని, బ్రాహ్మణులుగాని, తదితరులుగాని స్వయముగ నీజన్మములోనే ముక్తినొందగలరని మీరు తెల్పిన సమాధానము, వర్ణాధిక్యము, జాత్యహంకార ములచే, విఱ్ఱవీగి దేశమున కరిష్టములను దెప్పుచున్న వారికి శృంగభంగమే యగుచున్నది.

౬. సర్వమత ప్రదీపకా !

ఏ ముఖముగ ప్రవహించుచున్నను నదులన్నియు తుదకు సముద్రమునే చేరి సముద్రమునందే లయమగుచున్న విధమున ఏమతమునకు చెందినవారైనను కేవల సిద్ధాంత రాద్ధాంతముల తోనే తృప్తి జెందక ఆయామత ప్రవక్తలు బోధించిన ప్రకా రము అనుష్ఠానపరులై తమతమ ప్రయత్నములను మధ్యలో నిలిపివేయక తుదివరకు కొనసాగించినచో ఆ మతము లన్నియు పరమాత్మ నుండియే యుద్భవించి తిరిగి పరమాత్మయందే పర్యవసాన మొందుచున్న వనియు పరమత ద్వేషము అజ్ఞాన జనితమనియు మీరు కావించుచున్న మత సామరస్య ప్రచార మున కనుగుణ్యముగ మీ ఆశ్రమ పూజామందిరమున ప్రవేశ ద్వారములోని సర్వమత ప్రవక్తల దివ్యవిగ్రహములు స్థాపింపబడి అందరిచేతను ఆరాధింపబడుచుండ ప్రేక్షకులకు మీ విశాల భావము వెల్లడి యగుచుండుటలేదా!

6. స్వారాజ్యస్థాపకా !

(Quit India) (క్విట్ ఇండియా) మహా మంత్ర ప్రయోగముచేసి గాంధీమహాత్ముడు భారతదేశమున పరప్రభుత్వమునకు స్వస్తి వాక్యముచెప్పి స్వారాజ్యమును స్థాపింపచేసి యుండిన చందమున మీరును సోహంమంత్రార్థ ప్రభావమును బోధించి జీవుల హృదయక్షేత్రముల నుండి అనాత్మ అన్యప్రభుత్వమున కుద్వాసనజెప్పి ఆస్థానమున ఆత్మరాజ్యమును నెలకొల్పి, తద్వారా మహాత్ముడు స్థాపించిన స్వారాజ్యమును సురక్షితమొనర్చుటకై మీరు చేయుచున్న స్వారాజ్య స్థాపన కృషి ఎంతయో ప్రశంసార్హ మగుచున్నది.

7. భక్తిరసామృతదాతా !

చీకటిని పారద్రోలు దీప నిర్మాణమునకు (1) ప్రమిద (2) తైలము (3) వత్తి (4) జ్యోతి ఈ నాలుగును ఎట్లవసరములో అట్లనే లోకములో సర్వానర్థమూలమగు అజ్ఞానాంధకారమును ఛేదించు జ్ఞానదీపమునకు (1) గాంధిమహాత్ముడు బోధించు నిష్కామ కర్మయోగమును ప్రమిదయు (2) మలయాళ మునీంద్రులగు మీరుపదేశించు పరాభక్తియును తైలమును (3) అరవిందయోగి ప్రతిపాదించు ధ్యానసమాధియును వత్తియు (4) రమణ మహర్షులవారు ప్రకటించు "సోహం" జ్ఞానమను జ్యోతియు ఈ నాలుగంగములును అత్యంతావసరము అని కొందరు బుద్ధిమంతులు చిత్రించిన రూపకల్పము కొంతవరకు యుక్తియుక్తముగ నున్నది.

8. వాణిజ్యమందు పావనత్వములేదా!

వర్తకులు "బ్లాక్ మార్కెటుదార్లు" అనియు ప్రభుత్వోద్యోగస్థులు లంచగొండులనియు, న్యాయవాదులు అసత్యప్రేరకులనియు, పౌరోహిత్యము పాపకార్యమనియు ఇట్లు ప్రతివృత్తియందును అధర్మప్రాచుర్యమును వీక్షించు బుద్ధిమంతులు వెనుకకు మరలి తమ పూర్వీకుల దివ్యజీవితచరిత్రను సమీక్షచేసి నచో, ఏ వృత్తియందును దోషమిసుమంతయు లేదనియు, వ్యక్తులబుద్ధి మాలిన్యమునే పరమపవిత్రములైన వృత్తులయందు అన్యాయముగ నారోపించి వృత్తులను దూషించుచున్నారనియు ఇందుకు, వర్తకముచేసి జీవన్ముక్తుడైన, తులాధారుడు, ప్రజా పాలనముచేసి స్థితప్రజ్ఞుడైన జనకచక్రవర్తి, న్యాయవాద వృత్తి నవలంబించియు మహాత్ముడని జగద్విఖ్యాతి నొందిన గాంధి, పౌరోహిత్య మాచరించియు బ్రహ్మనిష్ఠుడని పూజింపబడు చున్న వసిష్ఠమహర్షి, వీరి పావనచరిత్రలు యదార్థ కథనము జేసి, సత్యమును లోకమునకు చాటుటలేదా !

9. దానమేవకలౌయుగే!

"దాతవ్యమిది యద్దానం దీయతేఽనుపకారిణే॥
దేశేకాలేచ పాత్రేచ తద్దానం సాత్వికంస్మృతమ్॥

అనగ ప్రత్యుపకారాపేక్ష లేక, యోగ్యములగు దేశ కాల పాత్రములు లభించినప్పుడు విధి నెఱింగి చేసిన దానము ఉత్తమదానమనియు ఇందుకు వ్యతిరిక్తములైనవి అయుక్త దానములనియు అయ్యవి ఉత్తమ ఫలదాయకములు కాజాల

వనియు ప్రమాణ ముండుటచే, ఈ లక్ష్యము ననుసరించి మేమిప్పుడు చేయుచున్న దానమునందు,

1. దేశమా—పురాణ ప్రసిద్ధంబై పాండవ మధ్యముండగు అర్జునుడు తపం బొనర్చిన ఇంద్రకీలాద్రి పుణ్యక్షేత్రమిది.

2. కాలమా—శ్రీ మహావిష్ణువు క్షీరసాగర యోగనిద్రాప్రబోధితుడై మేలుకువ జెందిన క్షీరాబ్ధి ద్వాదశ వ్రతానంతర కాలమిది.

3. పాత్రమా — నిర్వికల్పసమాధి నిష్ఠాగరిష్ఠులు, శ్రీ వ్యాసాశ్రమ స్థాపకులు, అధునిక కృష్ణద్వైపాయనుడు శ్రీ మలయాళ మహర్షి వరేణ్యుడు, అసంగానందగిరి యతీశ్వరులు.

ఇట్లు దేశ కాల పాత్ర సల్లక్షణములతో సమకూర్చబడిన ఈ భక్తి పారితోషికమును, ఈ ప్రేమ కానుకను, చంద్రునకొక నూలు పోగన్న చందమున మీరు పరిగ్రహించి నాతలమగు మా విజయవాడ వర్తక మహాజనులనే గాక, సర్వచరాచర జీవకోట్లను మీ యవ్యాజకరుణా కటాక్షమునకు పాత్రులుగ జేసి ఆశీర్వదింపుడని మీ చరణ సరోజములకు సాష్టాంగముగ మోకరించి వినమ్రులమై మిమ్ములను ప్రార్థించుచున్నాము.

ఓం తత్సత్

[illegible] విజయవాడ, — ఇట్లు విన్నవించు, విజయవాడ వర్తకసంఘమహాజనులు

ఓం

పూజ్యబాపుజీకి జోహార్లు

శ్రీ మహర్షి మలయాళ స్వాములవారి దివ్యచరణార విందములకు

భారతీయవైశ్య సంపాదకీయ వర్గమువారు సమర్పించిన

వి న తి ప త్ర ము

సిద్ధసంకల్పా !

తాము అత్యంతప్రేమతో మాకొసగిన మంగళాశీస్సులు శుభసందేశమును మా పత్రికా ముఖమున ప్రకటించుచు మేము అలనాడు ప్రారంభించిన భారతీయవైశ్య పత్రిక శుక్లపక్ష క్షపా కరుని భంగి దినదిన ప్రవర్ధమానమగుచు చతుర్దశ వర్షములు దేశసేవ, సంఘసేవ, దైవసేవయు చేయుచు వర్ధిల్లుచుండుటకు తమ యాశీర్వచన బలము, విశుద్ధప్రేమయు మాత్రమే కారణ ములని, కృతజ్ఞతాపూర్వకముగ విన్నవించుకొనుచున్నాము.

పత్రికాధిపా !

మావలెనే మీరును, ముద్రణాలయు, పత్రికానిర్వహణ భారమును వహించుటయేగాక, ఇరువదియైదు సంవత్సరముల కాలము అవిచ్ఛిన్నముగ సకాలమునకు పత్రికలు పోస్టుచేసి పాఠకలోకమున కందించగల అసదృశ ప్రజ్ఞను మీరు సంపా దించి, సాంఘిక, రాజకీయ, ఆర్థిక, వైజ్ఞానిక, సంస్కృతికాది ఉద్యమములన్నింటికిని ప్రాణప్రదమైన ఆధ్యాత్మిక శక్తిని మీరు

ఆంధ్రులకు ప్రసాదించుచున్న యుదంతము ప్రపంచములో ఆంధ్రేతరులకు అజ్ఞాతముగ నుంచుట వాంఛనీయముకాదని మాకు తోచుచున్నది.

విశాలహృదయా !

అసంఖ్యాకములైన మీ గ్రంథములు, అమృతతుల్యములైన మీ బోధలు ఇట్లు ఆంధ్రసీమలోనే బంధింపబడియుండక, విశాలప్రపంచమున పరివ్యాప్తములు కావలసియున్నందున, హిందీ, ఆంగ్లభాషలలోనికి వానిని భాషాంతరీకరణ మొనర్పించి ప్రచారమునందుంచుట యవసరమని మా విన్నపము.

సమదర్శీ !

వర్షజలమునకు పక్షపాతములేకున్నను, ఆ జలమును వ్యర్థముగ సాగరము పాలుచేయక, తమతమ క్షేత్రములలో సకాలమున కట్టలుకట్టి జలాశయములలో నిలువుకొని వ్యవసాయమున నుపయోగించుకొను కృషీవలులు మాత్రమే ఫలసాయమున కర్హులై, ఇట్లు జాగ్రతపడని వారందరు, దురదృష్టవంతు లగుచున్నారో, అట్లనే మీరు జాతిమత విభేదములేక మానవసోదరులను సహా చేరదీసి ఆత్మజ్ఞానమును సర్వులకును సమముగ బోధించుచుండ మీ జ్ఞానధనమును మా వర్తకసంఘము వారు ఉపయోగించుకొనక ఉదాసీనతను వహించియుండుట విచారకరము.

గంభీరాచలబుద్ధి !

(ఎ) ధర్మాచరణ కార్యక్రమమునందు మీ కఠోర, నియమ నిష్ఠలను పరికించనివారికి అభేద్యమైన వజ్రముయొక్క-కాఠిన్యమును, చరాచర ప్రాణికోట్లయెడల మీకుగల అపార అవ్యాజప్రేమను తిలకించువారికి నవనీతముయొక్క-మార్దవమును వ్యక్తమగు చుండుటయు (బి) మలబారు మీ మాతృదేశమయ్యును, కేరళము మీ మాతృభాషయయ్యును, ఆంధ్రభాష నెఱుంగని మీరు, మీ సేవనంతను మా తెలుగుతల్లికే ధార పోయుచుండుటయు (సి) సన్యాసులు జనసామాన్యులగు గృహస్థులకు నిరుపయోగులను దురభిప్రాయము ప్రబలియుండ గృహిణీ గృహస్థులను పావనమొనర్చి వారు ఋషిసంతానమును తృప్తిచేయు గృహస్థధర్మ రహస్యములను బోధించు "దివ్యజనవము" అను ఉత్తమోత్తమ గ్రంథమును మీరు రచించియుండుటయు, ఈ యపూర్వ సంఘటనలు, లోకమునకు విస్మయమును కలుగజేయుచున్నవనుట నిర్వివాదము.

అభివృద్ధికామా !

ఆదిత్యునిసహితము అప్పుడప్పుడు మేఘము లావరించు చందమున అఖండ తేజముతో విరాజిల్లు దివ్యసంస్థలను అభివృద్ధి నిరోధకశక్తులు అప్పుడప్పుడు ఆవరించుట తటస్థమగును. ఇట్టి శక్తులను కనిపెట్టి జాగరూకులైయుండుట అవసరము. మరియు ఆశ్రమములు అభివృద్ధిజెంది లోకమునకు ఇతోధికముగ సేవ కరించవలెనన్న అధునాతన పరిస్థితుల కనుగుణ్యముగను సనా

తన ధర్మసూత్రములకు విరోధములేకుండను, కార్యక్రమము నందు కొనిమార్పులు చేయుచుండుటయు అవసరము.

దీనదయాళూ !

ఆదిలో మీరు మా పత్రికను ఆశీర్వదించినట్లుగానే ఇక ముందును మా పత్రిక లోకమునకు ఇతోధిక సేవయొనర్చుటకు కావలసిన శక్తిసంపదలను ఆధ్యాత్మిక నైతికబలమును సర్వేశ్వరుడు మాకు ప్రసాదించునటుల అనుగ్రహింపుడని మరల మిమ్మును ప్రార్థించుచున్నాము.

ఇట్లు విన్నవించు
మీ పవిత్ర పాదసేవకుడు
అన్నవరపు సుబ్బారావుగుప్త
భారతీయవైశ్య సంపాదకులు

విజయవాడ
కొత్తగుళ్లు
14-12-1948

శ్రీ మహర్షి మలయాళ స్వాములవారి చాతుర్మాస్య మహాయాగోద్యమ ప్రచారమునకును శ్రీవారి సన్మానమునకును సంబంధించిన

జమా ఖర్చు లెక్క స్టేట్మెంటు.

విరాళముల నొసంగినవారు	యిచ్చిన మొత్తము		
శ్రీ బచ్చు కృష్ణయ్య, వెంకటేశ్వర్లుగార్లు	116	0	8
ది బెజవాడ రిటేల్ క్లాత్ మర్చంట్సు అసోసియేషన్ వారు	101	0	0
,, కాకరపర్తి భావనారాయణగారు	58	0	0
,, ఆలపాటి కుటుంబరావుగారు	25	0	8
,, దేసు వీరభద్రయ్య యీ. వెంకటసుబ్బయ్యగార్లు	25	0	8
,, మునగాల బసవయ్య యీ కుటుంబరావుగార్లు	25	0	8
,, గుండా కృష్ణమూర్తిగారు	25	0	8
,, అనుమాల శెట్టి, శ్రీరాములుగారు	25	0	8
,, నందిపాటి రామకృష్ణయ్యగారి కు॥ రామయ్య ,,	50	0	8
,, కపిలవాయి సత్యనారాయణగారు	25	0	8
,, బుద్ధా జగన్నాథంగారు	25	0	8
,, పచ్చ్వప పావయ్యగారు	25	0	8
,, రామా బైండింగువర్క్సువారు	25	0	0
,, ది బెజవాడ జూయెలర్సు అండ్ బులియన్ మర్చంట్సు అసోసియేషన్ వారు	25	0	0
,, కూనల పూర్ణచంద్రరావుగారు	20	0	0
,, చిట్టూరి చినపుల్లయ్య అండ్ బ్రదర్సు	15	0	8

విరాళములనొసంగినవారు	యిచ్చిన మొత్తము		
(శ్రీ) వులిపాటి సుబ్బారావు అండ్ కోవారు	15	0	0
,, పాలేపల్లి సుబ్బారావుగారి భార్య దుర్గాంబగారు	15	0	0
,, అన్నవరపు సుబ్బారావుగుప్తగారు	11	0	0
,, గుడివాడ పేరాజుగారు	10	0	8
,, మనికొండ వెంకటనరసింహంగారు	10	0	8
,, కనికిచెర్ల అనంతకోటయ్య అండ్ సన్సువారు	10	0	8
,, నంబూరు తాతయ్యగారి సుబ్బారావుగారు	10	0	8
,, గ్రంధి లక్ష్మణస్వామిబ్రదర్సుగారు	10	0	8
,, రావుల రామమూర్తిగారు	10	0	8
,, పొత్తూరి జాలయ్య సన్ సుబ్బారావుగారు	10	0	8
,, తమ్మన సత్యవర్ధనమూర్తిగారు	10	0	8
,, గుండా సత్యనారాయణగారు	10	0	8
,, కాజ అయోధ్యరామయ్యగారు	10	0	8
,, కనిగిచర్ల సత్యనారాణ అండ్ కోవారు	10	0	8
,, చేబ్రోలు భావనయ్య నంబూరు లక్ష్మయ్యగారు	10	0	8
,, కొలిశెట్టి వెంకటరత్నంగారు	10	0	8
,, శిఖాకొల్లి సుబ్రహ్మణ్యంగారు	10	0	8
,, తమ్మన భావనయ్య అండ్ సన్సు	10	0	8
,, తల్లం సత్యనారాయణగారు	10	0	8
,, వక్కలగడ్డ రంగారావు అండ్ బ్రదర్సు	10	0	8
,, ఆలపాటి రామమూర్తి గొల్లి కృష్ణమూర్తి అండ్ కోవారు	10	0	8
,, [illegible] వెంకటనారాయణ గ్రంధి[illegible]	[illegible]	[illegible]	[illegible]

విరాళములు నొసంగినవారు	యిచ్చిన మొత్తము		
శ్రీ గోపిశెట్టి మల్లయ్యగారు	10	0	0
,, బచ్చు శ్రీరాములుగారు	10	0	0
,, నందిపాటి జగన్నాయకులుగారు	10	0	0
,, సంకా నరసింహారావుగారు	10	0	0
,, పొట్టి లక్ష్మీపెరుమాళ్ళుగారు	10	0	0
,, వక్కలగడ్డ గోవిందంగారు	10	0	0
,, కురుకూరి రాజ్యవెంకట సత్యనారాయణగారు	10	0	0
,, బూర్లగడ్డ రంగరాజుగారు	10	0	0
,, తమ్మన వెంకటస్వామి అండ్ బ్రదర్సు	10	0	0
,, వనమా కోటిరత్నం, ఆదిశేషుగార్లు	10	0	0
,, కుక్కడపు పాపయ్యగారు	10	0	0
,, అప్పన రాధాకృష్ణమూర్తిగారు	10	0	0
,, ధి లక్ష్మీవిలాస్ రైస్ అండ్ గ్రౌండ్‌నట్ ఆయిల్ మిల్ కంపెనీ	10	0	0
,, గజవల్లి కోటయ్య, నూకల సుబ్బారావుగారు	10	0	0
,, కాజపోలిశెట్టి సుబ్బారావుగారు	10	0	0
,, చుండూరు వెంకట నాగభూషణం బ్రదర్సువారు	10	0	0
,, కంభంపాటి వెంకటరామయ్యగారు	10	0	0
,, రామా కేఫ్ ప్రొప్రయిటర్ దారు వేములలక్ష్మీనర్సు	10	0	0
,, ఘంటసాలసుబ్బారావు కొత్తకుటుంబరావుగారు	10	0	8
,, ది ఆంధ్రా పేపర్ అండ్ బోర్డుస్టోర్సు	5	0	0
,, పువ్వాడ వెంకటేశ్వరరావుగారు	5	0	8
,, నంబూరు వెంకటేశ్వరరావుగారు	5	0	8

విరాళముల నొసంగినవారు	యిచ్చిన మొత్తము రూ.		
శ్రీ మొగులయ్యారు వెంకటేశ్వర్లుగారు	5	0	3
,, మాజేటి వెంకటదుర్గయ్య సూర్యనారాయణగార్లు	5	0	3
,, సోము దుర్గయ్య మాజేటి రంగారావు గార్లు	5	0	3
,, ఆలపాటి వెంకయ్యగారు	5	0	3
,, రంగా అచ్చయ్యగారు	5	0	3
,, తూనిగుంట్ల లక్ష్మయ్యగారు	5	0	3
,, మాజేటి వెంకటరత్నంగారు	5	0	0
,, బుక్కా సూర్యనారాయణగారు	5	0	0
డిబ్బీలలో కానుకలు మొత్తం	27	4	6
వసూలు మొత్తం	1113	14	0
(1) శ్రీ స్వాములవారికి వస్తునిధిక్రింద సమర్పించినది	558	0	0
(2) ప్రచారమునకై అచ్చువేయించిన కరపత్రములు నోటీసులు సన్మానపత్రములు వగైరా ప్రింటింగ్ & ఫోటోలు	410	7	0
(3) శ్రీ స్వాములవారి బ్రహ్మవిద్యాప్రచార గ్రంథము జమాఖర్చు లెక్కసహా ప్రింటింగుకు	200	0	0
మొత్తం	1168	7	0

షరా:—

ఈ విధముగ విరాళముల నొసంగిన మహనీయు లకు మా కార్యనిర్వాహక సంఘమువారు కృతజ్ఞతా పూర్వక వందనముల నర్పించుచున్నారు.

మరియు ఈ గ్రంధ ముద్రణాదికముునకు ఏర్పడిన తరుగు మొత్తము రు. 55—0—0 లను పారమార్థిక విద్యాభిలాషు లగు శ్రీ గుండా కృష్ణమూర్తిగారు దైవ ప్రేరితులై, మాకు సమర్పించినందున శ్రీ వారికి మా ప్రత్యేకాభివందనములు—

ఇట్లు

విధేయులు,

నందిపాటి రామయ్య,

అధ్యక్షులు.